తీన్మార్
తెలుగు దినపత్రిక

# నక్సల్స్ లేని దిశగా భారత్

అయిదు దశాబ్దాలకుపైగా ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుం డా చేసిన మావోయిస్టు ఉద్యమం దేశంలో ఇప్పుడు కనుమరు గు కానుందా? అంటే అవుననే అనిపిస్తోంది. ఒకప్పుడు దేశంలోని చాలా రాష్ట్రాలకు విస్తరించిన ఈ ఉ ద్యమం ఇప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. దండకారణ్య ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగి స్తున్న మావోయిస్టులను తుదముట్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గత రెండు మూడేళ్లుగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2026 మార్చి చివరినాటికి మావోయిస్టురహిత దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించిన తర్వాత మావోయిస్టుల ఏరివేత జోరందుకుంది. ఛత్తీస్‌గఢ్–ఒడిషా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. దీనిపై తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నదన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుబెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నది. సీఆర్‌పీఎఫ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్–ఒడిషా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడాలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరగుతున్నది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు. తాజాగా రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో కీలక నేతలు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై గతంలో అలిపిరి వద్ద జరిగిన దాడి కేసులో చలపతి ప్రధాన నిందితుడు. చిత్తూరు జిల్లాకు చెందిన ఇతనిపై కోటి రివార్డు ఉండడం గమనార్హం. రెండు రాష్ట్రాల సరిహద్దు జిల్లాలయిన గరియాబంద్, నౌపాడ జిల్లాల అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తిరుగుతున్నారన్న నిఘావర్గాల సమాచా రం ఆధారంగా చత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా వెయ్యి మందికిపైగా కలిసి మూడు రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్‌లో మావోయిస్టులకు చావుదెబ్బ తగిలింది. కొత్త ఏడాది ప్రారంభమయిన 20 రోజుల్లోనే ఇప్పటివరకు 40 మందికి పైగా మావోయిస్ట లు మృతి చెందారు. ఈ నెల 16న బీజాపూర్ జిల్లాలోని కాంకేర్‌లో జరిగి న ఎన్‌కౌంటర్‌లో18 మంది మావోయిస్టులు హతమయ్యారు. రెండు ఎన్‌కౌంటర్లలో పలువురు కీలక నేతలు హతమైనట్లు మావోయిస్టు వర్గాలే అంగీకరించాయి. ఇక గత ఏడాది జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో 219 మం ది నక్సల్స్‌ను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. వీరంతా బస్తర్ ప్రాంతంలో హతమైనవారే. ఎన్‌కౌంటర్ల సందర్భంగా భద్రతా దళాలు ఏకే47, ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళ్లులాంటి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు డంప్‌ల ను స్వాధీనం చేసుకున్నా యి. అంతేకాకుండా 800 మందిని అరెస్టు చేయ గా, మరో 802 మంది ఆయుధాలను వదిలిపెట్టి పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. తాజా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా స్పందిస్తూ నక్సల్ ఉద్యమం అవసాన దశలో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. అమిత్ షా వ్యాఖ్యలు నిజమేనని కొంతకాలంగా జరుగుతున్న ఘటనలను చూస్తే అర్థమవుతుంది. నక్సల్స్‌కు ఆయువుపట్టయిన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఏర్పడడంతో కేంద్రం బస్తర్ అటవీ ప్రాంతంలో చేపట్టిన 'ఆపరేషన్ ప్రహార్'కు స్థానిక బలం కూడా తోడయింది. అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు లాంటి సాంకేతికతతో కేంద్రబలగాలు చేపట్టే గాలింపు చర్యలకు రాష్ట్ర పోలీసు బలగాలు దన్నుగా మారాయి. దీంతో బలగాలు గత కొన్ని నెలలుగా అడవంతా జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులు ఎదురుపడితే చాలు విగతజీవులుగా మారిపోతు న్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలగా నక్సల్స్ ఉద్యమంలోకి కొత్తగా రిక్రూట్‌మెంట్లు జరగడం లేదు. ఒకప్పుడు యువతను పెద్దగా ఆకర్షించిన ఈ ఉద్యమం ఇప్పుడు ఆ స్థాయిలో వారిని ఆకట్టుకోలేకపోతోంది. మరోవైపు అభివృద్ధి ఫలాలు తెచ్చిన మార్పు ఫలితంగా యువకులు ఎక్కువ మంది చదువులు, ఉ ద్యోగాలవైపు మొగ్గు చూపుతున్నారు. అంతేకాదు అయిదు దశాబ్దాల ఉద్యమంలో సాధించింది ఏమీ లేదని, వేలాది మంది బందూకులకు బలిగావడం ఒక్కటే మిగిలిందని వారికీ అర్థమవుతోంది. దళంలో ఉన్న కీలక నేతల్లో చాలామంది వయోభారానికి తోడు అనారోగ్యాల బారిన పడ్డంతో జనజీవన స్రవంతిలో కలవడానికి మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా అన్ని సాయుధ పోరాటాలలాగే ఈ ఉద్యమం కూడా రోజురోజుకు చిక్కి శల్యమవుతోంది. కనుమరుగు కావడం ఎంతో దూరంలో లేదనిపిస్తోంది.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

**– భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ప్రజాపాలన సందర్భంగా ఘనపురం మండలం చెల్పూర్, మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో భాగంగా జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత నాలుగు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాభితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన దరకాస్తులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని తెలిపారు. ఇప్పటికే అధికారులు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలను సర్వే నిర్వహించడం జరిగిందని, గ్రామసభలలో చదివి వినిపించిన జాబితాలో పేర్లు నమోదు కానీ కుటుంబాల వ్యక్తులు తిరిగి గ్రామ సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద దరకాస్తులు చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇదిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులైన వారందరికీ అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గణపురం, మొగుల్లపల్లి మండల ప్రత్యేక అధికారులు కుమారస్వామి, సునీత, తహసిల్దార్లు సత్యనారాయణ స్వామి, సునిత, ఎంపీడీవోలు భాస్కర్, మహబూబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయ లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, బాలిక కడుపులో ఉన్నప్పటి నుండి పుట్టి,పెరిగే వరకు వారికి సంక్షేమ శాఖ అండగా నిలుస్తుంది అని మరియు బాలికలకు అంగన్వాడి సెంటర్ ల ద్వారా ఫోష్టిక ఆహారం అందించడం, ప్రి స్కూల్ విద్యని అందించడం, పై చదువులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించడం తో పాటు తల్లి తండ్రులు లేని పిల్లలకి మిషన్ వాత్సల్య ద్వారా నెలకి 4,000 రూపాయలు 70 మందికి అందించడం జరుగుతుంది, పిల్లలలో ఏకాగ్రత,పోటీతత్వం, సమన్వయం పిల్లలలో తప్పకుండా ఉండాలని ఈ మూడు పిల్లలలో ఉంటే ఏదైనా సాధించగలరని తెలిపారు. అంతేకాకుండా పరిశుభ్రత అనేది చాలా ముఖ్యం అని,ఎవరు అయితే 10 వ తరగతిలో ప్రథమ స్థానం సాధిస్తారో వారికి 5,000 రూపాయలు బహుమతి గా ఇస్తాను అని తెలియచేసారు. పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని మరియు ఈ కాలంలో మొబైల్ ఫోన్స్ వాడకం ఎక్కువగా ఉందని అది పిల్లలపై ప్రభావం చూపుతుందని సాధ్యమైనంత మేరకు మొబైల్ ఫోన్ వాడకం పిల్లలు తగ్గించాలని సూచించారు. సీడీపీఓ మల్లీశ్వరి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు భారతదేశ పురుషాదిక్యత ఉన్న దేశంగా పేరుంది ఇప్పటి సమాజం మారినప్పటికీ కొన్నిచోట్ల వివక్షతలు జరుగుతూనే ఉన్నాయి అలా వివక్షతకి బాలికలు గురైతే ప్రశ్నించాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం గురించి వివరించారు. ఈ పథకం లింగ వివక్షతను తగ్గించడం కోసం తీసుకురావడం జరిగిందని, ఈ పథకంలో భాగంగా వివిధ రకాలైన కార్యక్రమాలు మా శాఖ తరపున నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలన్నింటినీ పిల్లలు సద్వినియోగపర్చుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత సిబ్బంది అనూష, క్రిష్ణ, సురేష్, అంగన్వాడి సూపర్వైజర్ లు, అంగన్వాడి సిబ్బంది, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు జరిగింది.

# ఎక్సయిస్ దాడుల్లో ఇద్దరు అరెస్ట్

**– ఒక బైక్, 20 లీటర్ల గుడుంబా స్వాధీనం**







పరకాల, జనవరి 24 (తీన్మార్ న్యూస్): గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం జాన్ పాకలో రూట్ వాచ్ నిర్వహించి గుడుంబా రవాణా చేస్తున్న పైడిపల్లికి చెందిన సింగారం జనార్దన్ ను అరెస్ట్ చేసి అతని వద్దనుండి 10 లీటర్ల గుడుంబా, ఒక బైక్ ను స్వాధీనం చేసుకొని, జాన్ పాకలో నిర్వహించిన దాడిలో బానోత్ స్వప్నను అరెస్ట్ చేసి ఆమె వద్ద నుండి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన 200 లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడులలో సీఐ పి. తాతాజీ, ఎస్ఐ లు జ్యోతి, పద్మ, సిబ్బంది లక్ష్మణ చారి, శ్రీనివాస్, సమ్మయ్య, విజయ్ కుమార్, రవి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను అనర్హులకు ఎంపిక

**గ్రామ సభలో ఆందోళన వ్యక్తం చేసిన 9వ వార్డు ప్రజలు**



ఆత్మకూర్, జనవరి 24 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల పథకాల గురించి మున్సిపల్ కౌన్సిలర్ మరియు మున్సిపల్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ను వేదిక మీదకు ఆహ్వానించాలని వార్డ్ ప్రజల డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలు అవకతవకలు జరిగినట్లు వార్డు ప్రజలు ఆందోళనకు దిగారు. అనర్హులను ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయడం సరైనది కాదని వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులపై ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు ఇట్టి ఎంపిక జాబితా పై విచారణ జరిపి అర్హులను గుర్తించి అర్హత అయినవారికి ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వారు వార్డు ప్రజలకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ వైస్ చైర్ పర్సన్ విజయ్ భాస్కర్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి 30 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి





**బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**

ములుగు, జనవరి 24 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని జాకారం గ్రామానికి చెందిన పూజారి రజిత పొలంలో కరెంట్ షాక్ కు గురై మృతి చెందగా ములుగు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి మృత దేహం వద్ద నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి ప్రకటించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న ఆమె మహిళా రైతు కరెంట్ షాక్ మూలంగా పొలంలో మృతి చెందడం చాలా బాధాకరమని, మృతురాలి కుటుంబానికి 30 లక్షల ఎక్స్ గ్రెషియ చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# కుమ్మరి నాగేశ్వరరావుని పరామర్శించిన బడే నాగజ్యోతి





ఏటూరు నాగారం, జనవరి 24 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం బుట్టాయి గూడెం గ్రామం కొత్తూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక లో భాగంగా నిర్వహించిన గ్రామ సభ లో లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేకపోవడంతో ఇదే గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వర్ రావు (నాగయ్య) మనస్తాపానికి చెంది అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యకి పాల్పడగా హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న బడే నాగజ్యోతి బాధితుడిని పరామర్శించి వారి యొక్క యోగ క్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరడం జరిగింది.

# జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు



**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లాలో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్లో క్రీడల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ డివైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్, వివిధ క్రీడా సంఘాల నాయకులతో క్రీడాబివృద్ధిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్ఎస్ లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్ హాల్, స్విమ్మింగ్ పూల్ రిపేరింగ్ పనులు, మౌలికవస్తులపై చర్చించారు. అలాగే కొత్తగా నిర్మిస్తున్న రెజ్లింగ్ హాల్, కబడ్డీ హాల్ పనులపై సమీక్షించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జేఎన్ఎస్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చర్చించారు. అలాగే మున్సిపల్, కుడా ఆధ్వర్యంలో జరుగుతున్న పనులపై సమీక్షించారు. క్రీడా అవసరాలు కావాల్సిన ఫండ్స్ తీసుకురావడానికి కావలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వరదరాజేశ్వరరావు, సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, కుడా అధికారులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే జాన్పహాడ్ దర్గాకు ప్రత్యేక స్థానం

- మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాను
- గత ప్రభుత్వంలో ఆర్బాటం తప్ప అభివృద్ధి లేదు
- మత సామరస్యానికి ప్రతీక జాన్పహాడ్ దర్గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- గంధం ఊరేగింపులో పాల్గొన్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే బీఎల్ఆర్




సూర్యాపేట, జనవరి 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోనే మత సామరస్యంతో అన్ని మతాలు, కులాల వారు కలసి నిర్వహించే ఏకైక ఉత్సవం మన దర్గా ఉత్సవం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాన్ పహాడ్ దర్గా ఉర్స్ ఉత్సవాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి గంధం ఊరేగింపులో పాల్గొని అనంతరం ధర్గాని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వచ్చి మన జాన్ పహాడ్ దర్గా ఉత్సవాలలో పాల్గొంటారని ఇంతటి విశిష్టత గల దర్గా జాన్ పహాడ్ దర్గా అని గుర్తుచేశారు. పాలకవీడు మండలంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో అర్భటమే తప్ప అభివృద్ధి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం అని అన్నారు. రెండో రోజులో భాగంగా జాన్ పహాడ్ దర్గా సంప్రదాయ రీతిలో అత్యంత వైభవంగా ఉర్సు ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన గంధం ఊరేగింపు జరిగింది. వక్స్ బోర్డు ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి తెచ్చిన గంధంను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దర్గా ముజావర్ ల ఇంటినుండి తీసుకొచ్చిన గంధమును చందల్ ఖానాలో ఉంచారు. గంధమును ప్రత్యేకంగా అలంకరించిన గుర్రంపై ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్దలతో ముస్లింలు గంధం తీసుకొని కల్మెట్ తండా, జాన్ పహాడ్, చెరువు తండా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపుగా తీసుకువచ్చిన గంధమును అందుకునేందుకు భక్తులు ఉత్సాహాన్ని చూపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జాన్ పహాడ్ సైదులు స్వామి వారి ఆశీస్సులతో ఈ సంవత్సరం పంటలు బాగా పండి రైతులు, ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# చిన్న జాతర అని చిన్నచూపు వద్దు

- భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
- జాతర విజయవంతానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
- మంత్రులు కొండ సురేఖ, సీతక్క



ములుగు జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే మినీ మేడం జాతరపై సంబంధిత అధికారులు చిన్న చూపు వద్దని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మంత్రలు కొండ సురేఖ, సీతక్క లు మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. అనంతరం రానున్న శ్రీ మేడారం సమక్క సారలమ్మ చిన్న జాతరకు పురస్కరించుకొని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తాడ్వాయి ఐటి డి ఏ గెస్ట్ హౌస్ లో దేవాదాయ శాఖ కమిషనర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరీష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మినీ మేడం జాతరకు దాదాపు 40భక్తులు అమ్మ వాళ్ళను దర్శించుకునే అవకాశం ఉందని, అమ్మ వాళ్ళని దర్శించుకున్న సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంగరంగ వైభవంగా జరిగే మినీ మేడం జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మినీ మేడం జాతర అన్ని చిన్నచూపుకు చూడకుండా అన్ని శాఖల అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో నిమగ్నం కావాలని సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులు, గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు, నిరంతరం విద్యుత్ సరఫరా, త్రాగునీరు సరఫరా చేయాలని అన్నారు. మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఈ ఓ రాజేందర్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గరావు, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై రవాణా శాఖ అధికారుల అవగాహనా




మహబూబాబాద్ జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుల కళాశాల మహబూబాబాద్ విద్యార్థులకు కు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ వెంకట్ రెడ్డి , అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియ ఎంతో కీలకం





**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**

వరంగల్ జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): శుక్రవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో, జాఫర్గడ్ మండలంలోని ఎంపిడిఓ కార్యాలయాల్లో కొనసాగుతోన్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల ఆన్లైన్ డేటా నమోదు తీరును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, అర్హులకు ఈ సంక్షేమ పథకాలను అందించేందుకు గాను సదరు దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం ఎంతో కీలకమని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వివరాలను ఆన్లైన్ లో సంక్షిప్తం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఎంపిడిఓలు విజయ శ్రీ, సుమన్, తహసీల్దార్ లు వెంకటేశ్వర్లు, శంకరయ్య, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల అభివృద్ధితోనే దేశ పురోభివృద్ధి

**సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రజని**






ఆత్మకూర్, జనవరి 24 (తీన్మార్ న్యూస్): సమాజంలో బాలికల సమగ్ర అభివృద్ధి తోనే దేశ పురోభివృద్ధి జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రజని అన్నారు. శుక్రవారం రోజు జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలురు తో పాటు బాలికలను సమానంగా చూస్తూ అవకాశాలు కల్పిస్తే బాలికలు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు బాలికలు అన్ని రంగాలలో రాణించే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చేయూతనివ్వాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో అమరచింత మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ సింగ్ ప్రధానోపాధ్యాయులు కళావతమ్మ కరుణాకర్ వాలెంటైర్లు రాజేంద్రకుమార్ కలంపాష లోక్ అదాలత్ సిబ్బంది స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# బడి పిల్లలకు కలిగించే క్రీడా స్ఫూర్తి అసలైన రాజ్యాంగ స్ఫూర్తి..

- గండు కుమార్ చల్వాయి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్



గోవిందరావుపేట : బడిలో విద్యార్థులకు కలిగించే క్రీడా స్ఫూర్తి అసలైన రాజ్యాంగ స్ఫూర్తి అని చల్వాయి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గండు కుమార్ అన్నారు. సర్వాయి మోడల్ పాఠశాలలో 26 జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు పలు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కుమార్ మాట్లాడుతూ పుస్తకాల్లో ఉన్నటువంటి విద్య బోధించడం మంచి మార్కులు సాధించే విధంగా తీర్చిదిద్దడం ఒక ఎత్తైతే శారీరకంగా మానసికంగా మరియు ఆట పోటీలలో దృఢంగా తయారు చేయడము మరొక ఎత్తు. విద్యార్థులకు బడిలో పాఠాలతో పాటు ఆటపాటల మీద కూడా కొంత సమయం కేటాయించాలి వారికి ఆట పోటీలను నిర్వహించాలి ప్రతి రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఆట పోటీలు నిజమంగా రాజ్యాంగ స్ఫూర్తిని ఇచ్చే విధంగా పిల్లలను బలోపేతం చేస్తాయి అన్నారు. 26 గణతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి పిల్లలకు ఆట పోటీలు కండక్ట్ చేశామని ఇందులో భాగంగా కబడ్డీ కోకో వాలీబాల్ లంగడి మరియు క్యారమ్స్ చెస్ అన్ని రకాల ఆట పోటీలను నిర్వహించి విద్యార్థులను ఉత్తేజింపజేశామన్నారు. మానసికల్లా సంతో విద్యార్థులు చాలా సంతోషంగా ఆట పోటీలలో పాల్గొన్నారు ఉత్సాహవంతులుగా తీర్చిదిద్దారు ఈ ఆట పోటీలు మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ మరియు స్కూల్ పీటి శ్రీనివాస్ కు ఉపాధ్యాయ బృందం పూర్తిగా సహకరించి విద్యార్థులను ఆనందంగా క్రీడల్లో పాల్గొనేలా చేశారు గెలుపొందిన విద్యార్థులందరికీ మరియు ఉపాధ్యాయ బృందానికి వ్యాయామ ఉపాధ్యాయునికి ప్రిన్సిపల్ గండు కుమార్ అభినందనలు తెలియజేశారు

# 82 కేజీల గంజాయి పట్టివేత

**కారుతోపాటు ఇద్దరి వ్యక్తుల అరెస్టు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): ఒరిస్సా నుంచి కేరళకు అక్రమ రవాణ అవుతున్న గంజాయి.

ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్, పోలీసులు, ఎస్ఓటీ అనేక రకాల విభాగాలు గంజాయిని అక్రమ రవాణను అడ్డుకుంటున్నారు. ఐనా గంజాయి అక్రమార్కులు శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లుగా గంజాయిని అక్రమ రవాణకు శ్రీకారం చుడుతూ ఎక్సైజ్ పోలీసులకుపట్టుబ డుతున్నారు. శుక్రవారం ఒరిస్సా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఒరిస్సా మల్కాన్గిరి జి ల్లా నుంచి కేరళకు అక్రమంగాతరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ టీం భద్రాచలం కూనవరం రోడ్డు ఆర్టీఓ చెక్పోస్టు వద్ద పట్టుకున్నారు. కారులో చూస్తే మాత్రం ఎక్కడ గంజాయి కనిపించదు. కాని కారు బ్యాక్ సీట్ల వెనుక ప్రత్యేకమైన అరను తయారు చేసి అందులో పాస్టిక్ కవర్లో ప్యాక్ చేసిన తీసుక వెలుతున్నారు. ఈ విషయాన్ని పనిగట్టిన ఎన్ ఫోర్స్ టీమ్ సీఐ సుంకరీ రమేష్ టీం పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గంజాయి ప్యాకెట్లను బ యటకు తీశారు. వాటిని తూకం వేయగా 82 కేజీలుగా ఉంది. కారుతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తీసుక వెలుతున్న కొట్టపంజు బ కోద్దీన్, అబ్దల్ నిజాద్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కేసును భద్రాచలం ఎక్సైజ్ పోలీస్లకు అప్పగించారు. పట్టుకున్న కారు, రెండు సెల్ ఫోన్లు, గంజాయి మార్కెట్ విలువ రూ.కోటీ ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీంలో హెడ్కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, హరిష్, విజయ్లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్రెడ్డి, ఖమ్మం అసిస్టేంట్ కమిషనర్ గణేష్ అభినందించారు.

# హద్దులు చెరిపేసిన కుంభమేళ

లక్నో: ఆధ్యాత్మికతకు ఎటువంటి సరిహద్దులులేవని ప్రయాగ్రాజ్లో జరుగుతోన్న మహాకుంభమేళాలో మరోసారి రుజువయ్యింది. రష్యా, ఉక్రెయిన్లు శత్రువులుగా మారి 1,000 రోజుల నుంచి రక్తపాత యుద్ధంలో చిక్కుకున్నప్పటికీ ఆ దేశాలకు చెందిన ఇద్దరు ఆధ్యాత్మికవేత్తలు కుంభమేళాలో ఒకే వేదికపై నుంచి ప్రేమ, శాంతి, కరుణల గురించి బోధిస్తున్నారు. వారే ఉక్రెయిన్కు చెందిన స్వామి విష్ణుదేవానంద గిరిజీ మహారాజ్, రష్యాకు చెందిన ఆనంద లీలా మాతా. ఇరువురూ ఒకే క్యాంపులో ఉంటూ రోజూ అనుగ్రహణ భాషణం చేస్తున్నారు. మహాకుంభ్ నగర్ సెక్టార్ 18లోని పైలట్ బాబా క్యాంపులో వీరు బసచేశారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు వీరి ప్రసంగాల కోసం క్యూ కడుతున్నారు. ఉక్రెయిన్, రష్యాలకు చెందిన 70 మందికిపైగా భక్తులు ఈ క్యాంపులో కలిసే ఉంటున్నారు. రెండు దేశాల నుంచి మరో 100 మంది వరకు వస్తారని భావిస్తున్నారు. సాంప్రదాయ ప్రార్థనలు, రోజువారీ జీవితంలో ఆధ్యాత్మికతను అన్వయించడం గురించి చర్చలు వీరి ప్రసంగాల్లో ఉంటాయి. తమ దేశాల్లోని వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటారు. అదే సమయంలో ఆధ్యాత్మికత సార్వత్రిక స్వభావాన్ని నొక్కి చెబుతారు. స్వామి విష్ణుదేవానంద గిరిజీ మహారాజ్ ఈశాన్య ఉక్రెయిన్లోని ఖార్కీవ్ నగరానికి చెందిన వాలేరీ.. ఆధ్యాత్మిక మార్గంలోకి ప్రవేశించి తన పేరును మార్చుకున్నారు. ప్రస్తుతం జునా అఖాడా మహామండలేశ్వర్గా ఉన్నారు. "భూమిపై అన్ని జీవుల మంచి, ఆనందం కోరుకునే 'లోకః సమస్తః సుఖినో భవంతు' అనే మంత్రాన్ని మనం గుర్తుంచుకోవాలి. మానవాళికి 'సత్వ శక్తి' లేదు. ధ్యానం ద్వారా ఒక సమాజంలో, దేశంలో, భూమిపై సత్వ శక్తి వ్యాపించినప్పుడు ప్రపంచం మంచిగా మారడం మొదలవుతుంది... ఇది స్వర్ణయుగమైన సత్య యుగం రాకకు వేదికను అందిస్తుంది' అని అన్నారు. ఆనంద మాత అసలు పేరు ఓల్గా. ఆమె పశ్చిమ్ రష్యాలోని నిజ్నీ నొవ్గోరోడ్కు చెందినవారు. ఆనంద మాత మాట్లాడుతూ.. 'ఇది నాకు ఐదో కుంభమేళా.. మొదటిసారి 2010లో మహామండలేశ్వర్ పైలట్ బాబా ఆహ్వానం మేరకు మొదటిసారి కుంభమేళాకు హాజరయ్యాను.. అప్పటి నుంచి ప్రతి కుంభమేళాకు వస్తూనే ఉన్నాను' అని తెలిపారు. 'కుంభమేళా అనేది సాధువుగా జీవించడానికి.. శాంతి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశం.. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొనడానికి చాలా మంది సాధువులు వస్తారు. వేలాది మంది ప్రజలు తమ కర్మను, చైతన్యాన్ని శుద్ధి చేసుకోవడానికి ఇదో మార్గం. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నా శిష్యులను కలవడానికి, వారికి సనాతన ధర్మ సంస్కృతిని చూపించడానికి, అద్వైత వేదాంత, శైవ మతం, యోగా, ధ్యాన బోధనలను తెలియజేయడానికి నేను ఇక్కడికి వచ్చాను' అని ఆనంద మాత అన్నారు. 'రష్యా, ఉక్రెయిన్ ప్రజలు తమ జాతీయతకు అతీతంగా ఒకే వేదికపై సామరస్యంగా ఉండటం..

# సమ్మక్క సారక్క లాగా పనిచేస్తూ జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తాం

**- మెరుగైన సేవల సౌలభ్యం కోసమే మండలాల ఏర్పాటు**
**- 10 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం నెరవేశాం**
**- సమిష్టి పోరాటంతోనే సమస్యల పరిష్కారం**
**- మంత్రులు కొండ సురేఖ, సీతక్క**





ములుగు జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా అభివృద్ధి కోసం సమ్మక్క సారలమ్మలా పనిచేస్తామని, మల్లంపల్లి గ్రామ ప్రజల సుదీర్ఘ 10 సంవత్సరాల పోరాట ఫలితంగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేశారని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మల్లంపల్లి మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో శుక్రవారం, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, డి సి సి బి చైర్మన్ మార్నేని రవీందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పోరాటాలతోని సమస్యలు పరిష్కారం అవుతాయని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సైతం సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ ప్రజల కల సోనియాగాంధీ నెరవేర్చారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం మంత్రి సీతక్క తాను సమ్మక్క సారలమ్మ లాగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు అమాయకులు కారని గతం ప్రభుత్వంలో నాయకులు మోసపూరమైన వాగ్దానం ఇవ్వడంతోనే రాష్ట్ర ప్రజలు మా ప్రభుత్వం ఏర్పాటుకు పట్టం కట్టారని అన్నారు. రానున్న రోజులలో ములుగు జిల్లా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 10 సంవత్సరాల మల్లంపల్లి ప్రజల సుదీర్ఘ పోరాటన్ని గుర్తించి ముఖ్యమంత్రి మండలం ఏర్పాటు చేశారని, శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామీ అని అన్నారు. మల్లంపల్లి గ్రామాల ప్రజల సమిష్టి పోరాట ఫలితంగానే మండల ఏర్పాటు జరిగిందని, రానున్న రోజులలో మల్లంపల్లి మండలంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను ఎన్నటికీ మర్చిపోలేదని ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. నూతన మండల పరిధిలోని ఉమర్ ఖాన్ భూములకు సంబంధించిన విషయంలో జిల్లా కలెక్టర్ తో చర్చించి అర్హులైన పేదలకు భూమి పట్టాలను చేస్తామని అన్నారు. మండలం లోని అన్ని గ్రామాలలో పలు రకాల పంటలు పండిస్తున్న రైతులకు రెండు పంటలు పండించే విధంగా సాగునీరు అందజేస్తామని, మండలంలో మార్కెట్ యాడ్ కోసం ఎంపీ ఫండ్ నుండి 50 లక్షలు కేటాయించాలని మంత్రి సీతక్క ఎంపి బలరాం నాయక్ ను కోరారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామసభలను ఏర్పాటు చేశామని, కొందరు కావాలనే అలజడి సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతు సాగు చేసుకునే భూములకు కాకుండా పలు రకాల భూములకు రైతుబంధు అందజేశారని, అలాంటి పరిస్థితి తిరిగి రాకుండా నిజమైన రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేయడంతో పాటు రైతుభరోసా ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వం మహిళలు అభయహస్తం కింద పొదుపు చేసుకోగా పావుల వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మహిళల రుణాలను పలు పథకాలకు వాడకం అట్టి డబ్బులు నేటి ప్రభుత్వం చెల్లిస్తున్నదని, మాట ఇస్తే తప్పకుండా మరో రెండు పథకాలను అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదని, మల్లంపల్లి మండలాన్ని జేడి మండలం గా నామకరణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఎమ్మార్వో విజయభాస్కర్, పిఏసిస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, మల్లంపల్లి జాక్ చైర్మన్ గోల్కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# డీకే అరుణమ్మను కలిసిన అజిత్ సింహారెడ్డి



నర్వ, జనవరి 24 (తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ నర్వ మండల నూతన అధ్యక్షునిగా తీలేటి అజిత్ సింహారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను మర్యాదపూర్వక కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం నర్వ మండల కేంద్రంలోని పలు సమస్యల గురించి నర్వ మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వారితో చర్చించారు. అభివృద్ధికి ఎల్లవేళల సహకరిస్తానని మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణమ్మ సానుకూలంగా స్పందించినట్లు నర్వ బిజెపి మండల అధ్యక్షులు అజిత్ సింహారెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మహబూబ్నగర్ బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పక్కాగా ఆన్లైన్ చేయాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం రాయపర్తి తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు పై వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా సంబంధిత వెబ్ సైట్ లో ఎంట్రీలు అయ్యేలా చూడాలని రాయపర్తి తహసిల్దార్ శ్రీనివాస్ మరియు ఎంపిడిఓ ను ఆదేశించారు. ఈ తనిఖీలో జెడ్పి సీఈఓ మరియు ఇందిరమ్మ ఇండ్ల నోడల్ ఆఫీసర్ రామ్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి కాన్స్టిట్యూషన్ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న రంగాల్లో బాలికలదే ప్రథమ స్థానం

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**







హనుమకొండ జిల్లా, జనవరి 24 (తీన్మార్ న్యూస్): విభిన్న రంగాల్లో బాలికలు రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో-భేటీ పడావో దశాబ్ది (2015-2025) ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా చాలా మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. రాణి రుద్రమదేవి పాలించిన జిల్లా ఇది అని పేర్కొన్నారు. జిల్లాలో ఎంతోమంది మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారని తెలిపారు. మహిళా ఐఏఎస్ లు జిల్లాలోనే అధికంగా పనిచేశారని చెప్పారు. మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదు అని, విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలే ప్రథమ స్థానం సాధిస్తున్నారని అన్నారు. సమాజంలో ఏదైనా కలుషితం కావచ్చు గాని ఒక్క తల్లి ప్రేమ మాత్రం ఎప్పుడు కలుషితం కాలేదన్నారు. ఆడపిల్లలకు తండ్రి పైనే ఎక్కువగా ప్రేమ ఉంటుందన్నారు. బాలికలకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి లింగ వివక్షతను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలను చదువు, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ప్రోత్సహించాలన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వాలు, ప్రజల సహకారంతోనే అన్ని కార్యక్రమాలు సక్సెస్ అవుతాయన్నారు. సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఎంతో ప్రాధాన్యత ఉండేదన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేస్తూ బాలికలు చాలా మంచి ప్రదర్శనను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న కుటుంబాలుగా మారిపోయాయని, తల్లిదండ్రులు బాలికలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాలికలు జాగ్రత్త అని చెప్పడమే కాకుండా బాలురకు బయటకు వెళ్ళినప్పుడు మీరు బాలికల జోలికి వెళ్లొద్దనే విషయాన్ని తల్లిదండ్రులూ తెలియజేయాలన్నారు. ఆధునిక యుగంలో పురుషులతో పాటు బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారన్నారు. బాలికలు కాన్ఫిడెన్స్ ని పెంపొందించుకొని ముందుకెళ్లాల న్నారు. బాలికలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమాజంలో లింగ వివక్షతను రూపుమాపాల న్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని తొలుతా రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభించారని పేర్కొన్నారు. దేశంలో బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకువచ్చార న్నారు. జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలికలు చదువులు, వివిధ రంగాల్లో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో బాలికలు వివిధ రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. బాలికలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చుట్టుఉన్న వారు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. బాలికలు క్రమశిక్షణ, పట్టుదలతో ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ఆస్ట్రోనాట్స్ కాగలుగుతున్నారని పేర్కొన్నారు. బాలికలందరికీ జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డిఈవో డి. వాసంతి మాట్లాడుతూ బాలికలు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. అన్ని రంగాల్లో బాలికలు, మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. చదువులోనూ బాలికలు ప్రతిభను చాటాలన్నారు. మానసిక దృఢత్వంతో పాటు శారీరకంగానూ ఫిట్ గా ఉండాలన్నారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య పరంగా జిల్లాలో మహిళలకు వివిధ వైద్య సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి మాట్లాడుతూ మహిళలు మరింత రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల విద్యార్థినులు అద్భుతంగా సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. పాటలు పాడడంతో పాటు వివిధ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. విద్యార్థినుల ఆటాపాటలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యా, సాంస్కృతిక, క్రీడా విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు అతిథుల చేతుల మీదుగా శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ చట్టం నియమాలు, లింగ నిర్ధరణ చేస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యల గురించి తెలిపే పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్జెడీ ఝాన్సీ లక్ష్మీబాయి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, రాజేంద్రప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

# 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటా విడుదల చేసిన నీతి ఆయోగ్

**- ఏపీకి 17వ స్థానం**
**- తెలంగాణకు 8వ స్థానం**
**- పంజాబ్ మినహా మిగతా రాష్ట్రాల పరిస్థితి ఫర్వాలేదని వెల్లడి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిలా వ్యవహరించే నీతి ఆయోగ్ 2022-23 ఏడాదికి గాను ఆర్థిక ఆరోగ్య డేటా విడుదల చేసింది. 2022-23లో ఏపీ 17వ స్థానంలో నిలిచినట్టు నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఏపీ ఆర్థిక ఆరోగ్య స్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలిపింది. అదే సమయంలో తెలంగాణ 8వ స్థానంలో నిలిచిందని వెల్లడించింది. 2022-23లో పంజాబ్ మినహా మిగతా రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య స్థితి బాగుందని వివరించింది. రాష్ట్రాల రెవెన్యూ సమీకరణ, వ్యయం, అప్పులు, చెల్లింపుల సామర్థ్యం తదితర అంశాల ప్రాతిపదికగా నీతి ఆయోగ్ ఈ నివేదిక రూపొందించింది. 16వ ఆర్థిక సంఘం చైర్మన్ ఈ నివేదికను విడుదల చేశారు.

# జిల్లాల్లో మంత్రులకు నిరసనగా సెగ

కరీంనగర్: తెలంగాణలో నిర్వహిస్తోన్న గ్రామ సభలు నిరసనలకు వేదికగా మారాయి. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం భారీగా దరఖాస్తులు సమర్పిస్తున్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తుల సంగతేంటని ప్రశ్నిస్తూ స్థానిక సమస్యలపై మండిపడుతున్నాయి. మంత్రులకు సైతం నిరసన సెగ తగిలింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు నిరసన ఆందోళనలకు వేదికలుగా మారుతున్నాయి. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల కోసం భారీగా దరఖాస్తులు సమర్పిస్తూనే ఇదివరకు ఇచ్చిన దరఖాస్తుల సంగతేంటని ప్రశ్నిస్తూ స్థానిక సమస్యలపై ఏకరువు పెడుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లకు నిరసన సెగ తగిలింది. నిరుపేదల నిరసన ఆందోళన మధ్య ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయి. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక జాబితా ఆమోదానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సభలు దరఖాస్తుల స్వీకరణ, నిరసన ఆందోళనకు వేదికలుగా మారాయి. ఏళ్ళ తరబడి రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం ప్రాథమికంగా తయారు చేసిన జాబితాలో పేర్లు లేకపోయే సరికి అర్హులైన నిరుపేదలు ఆగ్రహావేషాలు వ్యక్తం చేస్తూ అధికారులను పాలకులను నిలదీస్తున్నారు. ఇది వరకు ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయి... సమగ్ర కులగణన సర్వే ద్వారా తేల్చింది ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. మళ్ళీ ఎందుకు దరఖాస్తులు తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరసన ఆందోళనలతో చాలా గ్రామాల్లో ప్రభుత్వం ప్రాథమికంగా తయారు చేసిన జాబితాను ప్రకటించకుండా అర్హులైన నిరుపేదలందరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని అధికారులు పాలకులు ప్రకటించి తప్పించుకుంటున్నారు. ప్రజాపాలన గ్రామ సభలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నిరసన సెగ తగిలింది. ఉమ్మడి జిల్లాలో సుడిగాలి పర్యటనతో నాలుగు గ్రామ సభలో పాల్గొన్నారు. మానకొండూర్ నియోజకవర్గం రేణికుంట, చొప్పదండి నియోజకవర్గం నారాయణపూర్, వేములవాడ నియోజకవర్గం రుద్రంగి, ధర్మపురి నియోజకవర్గం జైన గ్రామసభలో పాల్గొన్న మంత్రులకు నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులు నిరసన సెగ తగిలించారు. రిజర్వాయర్ తో తమ కొంపలు ముంచొద్దని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రిజర్వాయర్ నుంచి ఇళ్లలోకి నీళ్లు చేరి నిద్రలేని రాత్రి గడపవలసి వచ్చిందని కన్నీటి పర్యంతమయ్యారు. మరికొందరు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇంకా ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని నిలదీశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతుండగా ఆందోళనతో అడ్డుతగిలారు. దీంతో మాజీ సర్పంచ్ నజీర్ హుస్సేన్ ను పోలీసులు అరెస్టు చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వారిని సముదాయించి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళు నిరంతర ప్రక్రియ అని నిరుపేదలందరికీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఆందోళన విరమింప జేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే నిరుపేదలకు పదేళ్లుగా రేషన్ కార్డులు అందలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. 10 ఏళ్ళలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ కార్డుల కోసం ఇప్పటికీ 40 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు అర్హులైన పేదలను అందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం త్వరలో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని అవి యధావిధిగా పని చేస్తాయని, పాత కార్డులను తొలగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు నిరంతర ప్రక్రియని తెలిపారు. ఇదివరకు దరఖాస్తు చేసుకోని వారు మాత్రమే ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో ప్రజావాణి, ప్రజాపాలన, మీసేవ లో దరఖాస్తు చేసుకున్న వారికి కుల గణనలో రేషన్ కార్డు లేదని తెలిపిన వారిలో అర్హులను గుర్తించి రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. నాలుగు పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో కొందరు ఓర్వలేక ప్రజల్ని రెచ్చగొడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. పదేళ్ళు ఏ పని చేయలేని వారు, ఇప్పుడు జాబితాలో పేర్లు లేవని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని చెప్పినా నమ్మకండి...ఎవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి పొన్నం కోరారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామన్నారు. గ్రామసభల్లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రాజెక్టుల బాటపట్టారు. నిర్మాణంలో ఉన్న నారాయణపూర్, కలికోట సూరమ్మ రిజర్వాయర్లను సందర్శించారు. స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం భూ సేకరణ పని పూర్తి కావాల్సి ఉందని అందుకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరారు. కలికోట సూరమ్మ రిజర్వాయర్ లో వచ్చే వర్షాకాలంలో నీటిని నిలువ చేసేలా కృషి చేస్తామని మంత్రులు తెలిపారు. అదేవిధంగా ఏడాదిలోగా నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి నామమాత్రం ప్రయోజనం చేకూర్చిందని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం జరిగేలా చూస్తుందన్నారు. నారాయణపూర్, కలికోట సూరమ్మ రిజర్వాయ ర్ లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఏడాదిలో పూర్తి చేయిస్తామ న్నారు.

# అధికారులు మారాలి

హైదరాబాద్: రోడ్ల వెడల్పు నేపథ్యంలో అడ్డుగోలుగా కూల్చివేతలకు అధికారులు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే దానం నాగేందర్. అధికారులు ఏకపక్షంగా కూల్చివేతలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాన్నారు. ఇలా చేస్తే రోజూవారి వ్యాపారాలు చేసుకునే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. హైదరాబాద్లో మీడియాతో ఆయన మాట్లాడారు. రోడ్డుపై వ్యాపారాలు పెట్టుకుని జీవితం సాగిస్తున్న వారి శాపనార్థాలు మంచిది కావన్నారు. అధికారులు మరోలా చేస్తున్నారని మనసులోని మాట బయటపెట్టారు. ఇలా కూల్చివేస్తే రోజువారీ వ్యాపారం చేసుకునేవాళ్ల పరిస్థితి ఏంటన్నారు. ఈ క్రమంలో కుమారి ఆంటీ విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి పాలసీ గనుక తీసుకుంటే, తొలుత ఓల్డ్ సిటీ నుంచి మొదలు పెట్టాలన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇది రాజకీయానికి సంబంధించిన విషయమని, కేవలం పేద ప్రజల జీవితాల ప్రభావం చూపుతుందన్నారు. ప్రభుత్వ పరంగా ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలి కాబట్టి, తాను మాట్లాడుతున్నానని చెప్పుకొచ్చారు. తామే సుప్రీం అనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని, ఇది మంచిది కాదన్నారు. ప్రభుత్వ ఆలోచనను పరిగణనలోకి తీసుకుని పని చేయాలన్నారు. బాధ్యత అనేది ప్రజాప్రతినిధులకు ఉంటుందని, అందుకే ప్రజల ఆవేదనను బయటపెట్టినట్టు తెలిపారు.

# రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ ఆఫీసులో కమీషన్ల దందా

**- ఫైళ్ల క్లియరెన్స్ కోసం 9 నుంచి 12 శాతం వసూలు**

**- ఏసీబీ డీజీకి సర్పంచుల సంఘం జేఏసీ ఫిర్యాదు**



హైదరాబాద్: ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆఫీసులో 9 నుంచి 12 శాతం కమీషన్ల దందా నడుస్తున్నదని కాంట్రాక్టర్లు చెబుతున్నారనీ, ఒక్కో ఫైల్ క్లియరెన్స్ కోసం 9 నుంచి 12 శాతం వసూలు చేస్తున్నారని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, నాయకులు కె.శంకర్ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాలని ఏసీబీని కోరారు. గురువారం హైదరాబాద్‌లో ఈ మేరకు ఏసీబీ డీజీ విజరుకుమార్‌కి వినతిపత్రం అందజేశారు. తమ ఫిర్యాదును సుమోటోగా స్వీకరించి విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల విషయంలో కమీషన్లు చెల్లించే పరిస్థితిలో లేనందునే క్లియరెన్స్ చేయడం లేదని ఆరోపించారు. కమీషన్లు తీసుకుంటున్న వారిపై నిఘాపెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్‌డీఎఫ్, మన ఊరు-మన బడి కింద జనరేట్ అయిన చెక్కులను ప్రభుత్వం క్లియర్ చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# విశ్వవిద్యాలయాలు వెలవెల

**- ఆచార్యుల పోస్టుల్లో 73 శాతం ఖాళీ**

**- కుంటుపడుతున్న విద్యాప్రమాణాలు**

**- ఏటా రిటైర్మెంట్లే తప్ప నియామకాల్లేవు**

**- తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఇదే పద్ధతి**

**- ఖాళీల భర్తీకి విధానం ప్రకటించని ప్రభుత్వం**



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు వెలవెలబోతున్నాయి. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల్లో ఏకంగా 73 శాతం ఖాళీలున్నాయి. 12 విశ్వవిద్యాలయాల పరిధిలో మొత్తం 2,817 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 757 (26.87 శాతం) మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 (73.13 శాతం) ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో 1,267 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, వాటిలో 331 (26.12 శాతం) మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఏకంగా 936 (73.87 శాతం) ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో 409 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, 79 (19.32 శాతం) మంది మాత్రమే ఉన్నారు. ఏకంగా 330 (80.68 శాతం) ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిస్థితి ఈ రెండు విశ్వవిద్యాలయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నది. ప్రతినెలా ప్రొఫెసర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. 12 ఏండ్లుగా నియామకాల ప్రక్రియ మాత్రం ప్రభుత్వాలు చేపట్టడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా 2013లో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాల ప్రక్రియ సాగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత కూడా వర్సిటీల్లో నియామకాల ప్రక్రియను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టకపోవడం గమనార్హం. తెలంగాణ వచ్చినా వర్సిటీల్లో ఆచార్యుల పోస్టులను భర్తీ చేయకపోవడంతో దీనావస్థలో ఉన్నాయి.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగొద్దు

**- అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**- రైతులు, వినియోగదారులు,మీడియాను సమీక్షల్లో భాగస్వామ్యం చేయాలి**

**- 1912ను విస్తృతంగా ప్రచారం చేయాలి : ఎన్‌పీడీసీఎల్, ట్రాన్స్‌కో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



-హైదరాబాద్: రానున్న వేసవిలో రెప్పపాటు కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఎన్‌పీడీసీఎల్, ట్రాన్స్‌కో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను నిరాటంకంగా సరఫరా చేయాలని సూచించారు. వేసవి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా సీఎండీలు మొదలు ఎస్ఈల వరకు క్షేత్రస్థాయిలో పర్యటించాలనీ, విస్తృతంగా సమీక్ష, అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. వాటిలో రైతులను, వినియోగదారులను, మీడియా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఉన్నతాధికారులు క్షేత్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. 108 తరహాలోనే విద్యుత్ సరఫరాలో సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన డయల్ '1912' ఫోన్‌నెంబర్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. 1912కు వచ్చిన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలనీ, ఆ వ్యవస్థ నిర్వహణ ప్రచారానికి అదనపు నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్‌పీడీసీఎల్ పరిధిలో వచ్చే మార్చిలో పీక్ డిమాండ్ 6328 మెగా వాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పీక్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని సబ్ స్టేషన్ల వారీగా ఓవర్ లోడ్ సమస్యలను పరిష్కరించాలనీ, ట్రాన్స్ మిషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఒకవేళ ఈదురు గాలుల వలన విద్యుత్ అంతరాయం ఏర్పడితే ఈఆర్‌టీ (ఎమర్జెన్సీ రీస్టోర్ టీం) వాహనాలను వాడుకోవాలని తెలిపారు. మెరుగైన సరఫరాకు అహర్నిశలు కష్టపడుతున్న ట్రాన్స్‌కో, ఎన్‌పీడీసీఎస్ అధికారులను అభినందించారు. ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. వేసవి దృష్టా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామనీ, ఇబ్బందుల్లేకుండా వినియోగదా రులకు విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. విద్యుత్ సమస్యలు తలెత్తినా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ట్రాన్స్‌కో సీఎండీ డి.కృష్ణభాస్కర్ మాట్లాడుతూ..ఎప్పటికప్పుడు లోడ్‌పై పర్యవేక్షణ చేస్తూ 132/33 కేవీ సబ్ స్టేషన్లలో కావాల్సిన సామర్థ్యం మేరకు పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లను పెంచుతున్నామనీ, దీని వలన వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా అంతరాయాలు ఏర్పడవని వివరించారు. ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ.. వేసవి కాలానికి సంబంధించి మార్చిలో 6,328 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందన్న అంచనా మేరకు ఏర్పాట్లు చేశామన్నారు. అందులో భాగంగా 44 పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, మరో 32 వచ్చే నెల వరకు పూర్తి చేస్తామని తెలిపారు. 33 కేవి 13 ఓవర్ లోడ్ ఫీడర్స్, 11 కేవి 35 ఓవర్ లోడ్ ఫీడర్స్ కూడా లోడ్ రిలీఫ్ చేశామని అన్నారు. ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం పెంపు, ప్రత్యామ్నాయ లైన్ల ఏర్పాటు, 17 కొత్త సబ్ స్టేషన్ల ఏర్పాటు, రాబోయే మార్చిలో 12 కొత్త సబ్ స్టేషన్ల ప్రారంభిస్తామని వివరించారు. ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 4 వరకు క్షేత్రస్థాయిలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తామన్నారు. 27న నోడల్ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్‌ను వెల్లడిస్తారని తెలిపారు. 29న నోడల్ అధికారులు ట్రాన్స్‌కో ఉన్నతా అధికారులతో కలిసి జిల్లా, సబ్ డివిజన్ స్థాయిలో వేసవి కార్యాచరణపై, ఫిబ్రవరి 4న ఎస్ఈలు డివిజన్ స్థాయిలో పూర్తి సిబ్బందితో కలసి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు.

# కళ పోరాట ఆయుధం

**- సకల కళలకు శ్రమే పుట్టినిల్లు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య**

**- సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఉత్సాహ భరితంగా ప్రారంభమైన రాష్ట్ర ప్రజా సాంస్కృతికోత్సవాలు**

**- కార్మిక పోరాట స్ఫూర్తిని నింపిన హల్లాబోల్**

**- నియంతృత్వంపై ఉక్కు పిడికిలి డెమోక్రసీ**

**- పోరాట తెగువను చాటిన వీర తెలంగాణ**

**- ప్రజల్ని ఆలోచింపజేసిన వీధి నాటకాలు,పాటలు**




మెదక్: శ్రమ నుంచి పుట్టిన ఆటా-పాటా-మాట ఉవ్వెత్తున ఎగసిపడే ప్రజా పోరాటాలకు ఆయుధం లాంటివని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ఈ నెల 25-28 తేదీల్లో సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో రాష్ట్ర స్థాయి ప్రజా సాంస్కృతికోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంస్కృతికోత్సవాల్లో కళాకారులు ప్రదర్శించిన వీధి నాటికలు, పాటలు, డప్పుల దరువుల్లో ప్రజా జీవితాలకు సంబంధించిన అంశాలను వివరించారన్నారు. ప్రజల్ని ఆలోచింప చేయడమే కాకుండా చైతన్య పర్చి పోరాటాల వైపు నడిపేందుకు పాట, ఆట ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. హాష్మి, ముగ్దుం మైనోద్దీన్ లాంటి ఆనాటి గొప్ప కళాకారులతో పాటు నేటి ఎంతో మంది కళాకారులు ప్రజల గొంతుకై ఆడిపాడిన పరిస్థితి ఉందన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో ప్రజలెదుర్కొన్న ఏ సమస్యలూ పరిష్కారానికి నోచలేదన్నారు. అందుకే సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో పలు కీలకమైన నిర్ణయాలు తీసుకోబడతాయన్నారు. రాబోయే కాలంలో ఉవ్వెత్తున ప్రజా ఉద్యమాలు నడిపేందుకు పోరాట కర్తవ్యాల్ని రూపొందిస్తామని తెలిపారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**





జగిత్యాల: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.

జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో ఒకేషనల్ నేతాజీ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్ హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులకు మంచి పునాది ఇవ్వడంలో ఉపాధ్యాయ బృందం కృషి ఎనలేనిదని, విద్యార్థులు గొప్ప ఎత్తులకు ఎదిగి ఉపాధ్యాయుల పేరుని నిలబెట్టాలని సూచించారు.

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని,విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. విద్యార్థులు చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పిలుపు నిచ్చారు. సమావేశంలో విద్యార్థులు నృత్యాలు, ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సింగం భాస్కర్, బలరామ కృష్ణ,మనాపూర్ రాజనర్సయ్య ,సత్యనారాయణ రావు, బి గంగాధర్, నేతాజీ జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు,

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి**



జగిత్యాల: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని 17,18,22,23,24,38 వార్డుల్లో టియూఎఫ్ఐడిసి నిధులు రూపాయలు 1 కోటి 3 లక్షలతో ఆయా వార్డులలో అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తోకలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్హులను గుర్తించేందుకు పట్టణాల్లో వార్డు సభలు, గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు..ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ నాలుగు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలిపారు.వార్డు సభల ద్వారా దరఖాస్తు చేసుకోలేనివారు, ఈ నెల 26 తర్వాత ఎప్పుడైనా మండల కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి.. తమ సంబంధింత పత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర పథకాలు ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసి అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, గ్రామ సభలలో లబ్ధిదారులు జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు గురి కావలిసిన అవసరం లేదని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని అన్నారు.కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని చైర్ పర్సన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు పద్మ సింగరావు,చుక్క నవీన్,పులి రమ,జుంబర్తి రాజ్ కుమార్,గుర్రం రాము,దాసరి లావణ్య ప్రవీణ్,ఏఈ అనిల్, నాయకులు వీర బత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేష్, దుమాల రాజ్ కుమార్, వార్డు ప్రజలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లిస్టుల్లో పేర్లు లేనివారికి బిగ్ రిలీఫ్

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా హడావుడి నెలకొంది. జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాల అమలు నేపథ్యంలో.. గ్రామ, వార్డు సభలతో రాష్ట్రవ్యాప్తంగా సందడి వాతావరణం ఏర్పడింది. అయితే.. రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను అధికారులు చదివి వినిపిస్తున్నారు. అయితే.. ప్రజాపాలన సమయంలో, కుల గణన సమయంలో ఇచ్చిన వివరాల ప్రకరమే జాబితాలు తయారు చేస్తామని చెప్పిన సర్కార్.. జాబితాల్లో మాత్రం అర్హులందరి పేర్లు ప్రకటించకపోవటంతో పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. అయితే.. అర్హులైన వారి పేర్లు జాబితాల్లో రాకపోతే ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మళ్లీ దరఖాస్తులు ఇస్తే పరిశీలిస్తామని అధికారులు చెప్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చివరి లబ్ధిదారుడికి కూడా సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటు న్నామని మంత్రి తెలిపారు. ఈ క్రమంలోనే.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి భరోసా ఇచ్చారు. ఐదేళ్ల పాటు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటామని.. పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ క్రమంలోనే.. ప్రచారంలో ఉన్న జాబితా ఫైనల్ లిస్ట్ కాదని.. అవి కేవలం వెరిఫికేషన్ కోసం మాత్రమేనని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఇదే క్రమంలో.. బీఆర్ఎస్ అధ్యయన కమిటీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో కేవలం 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చినట్టుగా మంత్రి గుర్తుచేశారు. కానీ..తాము మాత్రం లక్షల్లో ఇవ్వబోతున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల జారీపై గ్రామాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టి.. ప్రజలకు వాస్తవాలు వివరించాలని ప్రజా ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. జనవరి 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్టు తెలిపారు. తెలంగాణలోని అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందే వరకూ కొనసాగిస్తామని వెల్లడించారు. సామాజిక ఆర్థిక సర్వే, ప్రజా పాలన దరఖాస్తులు, కులగణనతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గతంలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.మరోవైపు.. కృష్ణా జలాలపై కూడా అబద్ధాలు చెబుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.రావాల్సిన నీళ్లను.బీఆర్ఎస్ ప్రభుత్వం వాళ్లకి అన్యాయంగా అప్పగించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జెఎన్టీయూహెచ్‌లో పాస్ చేస్తామని డబ్బులు వసూలు

**- నిందితులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్**




బాలానగర్: కూకట్‌పల్లి జేఎన్టీయూహెచ్‌లో ఇంజినీరింగ్, ఇతర కోర్సుల్లో ఫెయిలైన విద్యార్థులు లక్ష రూపాయలు ఇస్తే పాస్ చేస్తామని డబ్బులు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు విచారణ కమిటీ వేయాలని కోరింది. ఈసీఐఎల్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ విలేకరులతో మాట్లాడారు. కూకట్‌పల్లి జేఎన్టీయూహెచ్‌లో ఫెయిలైన విద్యార్థులను పాస్ చేయించే విధంగా లక్షల్లో వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌ను దెబ్బతీయడం కోసమే ఈ విధంగా పని చేశారేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఎందరో విద్యార్థులను టెక్నికల్‌గా తయారు చేసిన గొప్ప యూనివర్సిటీ అని, అలాంటి యూనివర్సిటీలో విద్యార్థులను పక్కదోవ పట్టించడం ఆందోళనకరమన్నారు. ఎంతమంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఎన్ని లక్షలు వసూలు చేశారనే దానిపై ప్రభుత్వం విచారణ కమిటీ వేయాలని కోరారు. అలాగే, ఏ కళాశాల విద్యార్థులు ఫెయిల్ అయితే వారి దగ్గర్నుంచి లక్షల రూపాయలు వసూలు చేశారో ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమాలను బట్టబయలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కరీంనగర్ లో వెజ్..నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించిన

## కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్: ప్రజలంతా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరిన సంజయ్ కరీంనగర్ లోని పద్మానగర్ లో దాదాపు 14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ లో 14 కోట్లతో నిర్మించిన ఈ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. నాకు తెలిసి రాష్ట్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇంత మంచి మార్కెట్ ఎక్కడా లేదనుకుంటా. ఈ మార్కెట్ కరీంనగర్ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దీంతోపాటు కరీంనగర్ లోని ఇతర వార్డుల్లోనూ ప్రజల సౌకర్యార్థం ఈ మార్కెట్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. దానివల్ల ప్రజలకు దూర భారం తగ్గుతుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సహకరించాలని కోరుతున్నా. అట్లాగే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ నిధులను చెల్లించాల్సి ఉంది..వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నా.

అట్లాగే నేడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కరీంనగర్ లో 24 గంటలపాటు మంచి నీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నరు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరు కాబోతున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డులో నిర్వహించే సభకు ప్రజలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరుతున్నా.

# భార్యను చంపి... కుక్కర్ లో ఉడికించి... పొడి చేసి...

## అనుమానమే... పెనుభూతమై

హైదరాబాద్,: తెలంగాణలో దారుణం చోటుచేసుకుంది. భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్ లో ఉడికించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ లో ఈ దారుణం జరిగింది. ఈ నెల 18న తన భార్య వెంకట మాధవి కనిపించడం లేదని భర్త గురుమూర్తి...భార్య తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో పోలీసులకు షాకింగ్ విషయాలు తెలిశాయి. భార్యాభర్తలు గురుమూర్తి, వెంకట మాధవి మధ్య గత కొన్ని రోజులుగా మనస్పర్థలు ఉన్నాయని, తరచూ గొడవపడు తుండేవారని పోలీసులకు తెలిపింది. భార్యను చంపిన గురుమూర్తి.. ఆ తర్వాత తనకేం తెలియనట్టు వ్యవహరించాడు. ఎవరికీ అనుమానం రాకుండా అమాయక చక్రవర్తిలా నటించాడు. అయితే రోజులు గడిచినా మాధవి నుంచి ఎలాంటి ఫోన్‌కాల్ రాకపోవడంతో కన్నవాళ్లకు అను మానం వచ్చింది. తమ బిడ్డ కనిపించడం లేదంటూ ఈనెల 13న మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారుదీంతో భర్త గురుమూర్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో గురుమూర్తి అసలు విషయం చెప్పాడు.తన భార్యను తానే హత్య చేశానని గురు మూర్తి ఒప్పుకున్నాడు. భార్య మృతదేహాన్ని ముక్క ముక్కలుగా చేసి కుక్కర్ ఉడికించానని చెప్పాడు. అనంతరం ఆ ముక్కలను జిల్లెలగూడ చెరువులో పడేసినట్టు చెప్పాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహం ఆనవాళ్ల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. గురుమూర్తి గతంలో ఆర్మీలో పనిచేసి రిటైరైనట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం కంచన్‌బాగ్‌లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. తూప్రాన్‌పేట్‌లోని దండుపల్లిలో గురుమూర్తి కుటుంబంతో నివశిస్తు?న్నాడు. వెంకట మాధవి మిస్సింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి వృత్తి రీత్యా డీఆర్డీవో కాంట్రాక్ట్ ఉ ద్యోగిగా పనిచేస్తూ.. జిల్లెల్లగూడలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35)తో కలిసి జీవిస్తున్నాడు. వీరి సంసారంలో అనుమానం తలెత్తింది. దీంతో గురుమూర్తి తన భార్య వెంకట మాధవిని అనుమానించేవాడు. ఈ విషయమై ఇరువురి మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చెలరేగింది. దీంతో ఆగ్రహానికి లోనైనా గురుమూర్తి భార్యను అత్యంత దారుణంగా హత్య చేశాడు. అనంతరం భార్య మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోశాడు. కమర్షియల్ సిలిండర్ తెచ్చి ముక్కలను ఉడకబెట్టాడు. అనంతరం కొన్ని ముక్కలను ఎండబెట్టి పొడిగా మార్చాడు. భార్యను చంపడానికి ముందు ట్రయల్ కోసం ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ఉడకబెట్టాడు. ఇదే విషయాన్ని విచారణలో అంగీకరించాడన్నారు పోలీసులు. గురుమూర్తి శాడిజం కన్నబిడ్డలతో పాటు బంధువుల్ని నివ్వెరపోయేలా చేసింది. కేవలం అనుమానంతోనే భార్యను కడతేర్చా డా? ఇంకేవైనా కారణాలు ఉన్నాయా? మర్డర్ ఎపిసోడ్‌లో గురుమూర్తికి ఎవరైనా సహకరించారా అన్న కోణంలో పోలీసులు ఆరాతీస్తున్నారు మృతదేహం పొడిని బకెట్‌లో తీసుకువెళ్లి జిల్లెలగూడ చెరువులో కలిపేశాడు.వెంకట మాధవి మృతదేహానికి సంబంధించి ఆనవాళ్ల కోసం పోలీసులు చెరువులో గాలిస్తున్నారు. బుడిద కావడంతో ఎలాంటి ఆనవాళ్లు దొరకడంలేదని తెలుస్తోంది. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకంల రేపుతోంది

# హైదరాబాద్‌లో విప్రో విస్తరణ

## గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్

## 5000 మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు

విప్రో కంపెనీ హైదరాబాద్లో తమ క్యాంపస్ విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లి లో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో అదనంగా 5000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి.దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ తో సమావేశమయ్యారు.ఈ కీలక ప్రకటన విడుదల చేశారు. హైదరా బాద్‌లో ఐటీ రంగం వృద్ధిలో విప్రో కీలక భాగస్వామి. విప్రో క్యాంపస్ విస్తరణతో రాష్ట్రంలో సాంకేతిక రంగం మరింత వృద్ధి చెందనుంది. ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి.కొత్త ఐటీ సెంటర్ రాబోయే రెండు మూడేండ్లలో పూర్తవుతుంది. ప్రభుత్వంతో విప్రో చేసు కున్న ఒప్పందంతో ప్రపంచ ఐటీ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ ఖ్యాతి మరింత బలోపేతమవుతుంది.విప్రో విస్తరణ ప్రణాళిక ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. విప్రో లాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం తమకు ఉత్సాహంగా ఉందనిఈ సందర్భంగా విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకోవాలని మంత్రి విప్రో కంపెనీని ఆహ్వానించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీలు వీళ్లేనా...?

నిజామాబాద్: త్వరలో ఖాళీ కాబోతున్న గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలపై అధికార కాంగ్రెస్ పార్టీ గట్టిగానే ఫోకస్ పెట్టింది. మూడుకి మూడు స్థానాలు గెలుచుకుని శాసనమండలిలో బలం పెంచుకోవడానికి వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగా అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ఆచితూచి అడుగులు వేస్తుంది. సమర్థులైన అభ్యర్థులను లిస్ట్ అవుట్ చేసి హైకమాండ్ ఆమోదం కోసం పంపినట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికలకు సమయం సమీపిస్తుండడంతో ఆశవహులు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీ అయ్యారంట.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పి.. మాట ప్రకారం 53 వేల పైగా ఉద్యోగ నియామక పత్రాలను ఇచ్చింది. దీంతో నిరుద్యోగ వర్గం తమకు మద్దతుగా నిలబడుతుందని అంచనా వేస్తోంది హస్తం పార్టీ. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఎన్నిక దగ్గర పడుతుంది. ఇలాంటి తరుణంలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించిన రేవంత్ రెడ్డి సర్కారు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఈజీ గా గెలుస్తామన్న ధీమాతో కనిపిస్తుంది.ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంతో పాటు రెండు టీచర్ నియోజకవర్గ ఎమ్మెల్సీల ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 31 నాటికి ముగ్గురు ఎమ్మెల్సీల పదవీ కాలం పూర్తి కానుంది. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఎంపికపై కసరత్తు కాంగ్రెస్ ఇప్పటికే మొదలుపెట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు, జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను ఇప్పటికే సేకరిస్తుంది. రాష్ట్ర అధినాయకత్వం ఖాళీ అవుతున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సమీక్ష సమావేశాలు సైతం పూర్తి చేశారు. ఈ వారంలో అభ్యర్థుల ఎంపిక కు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ భావిస్తోంది.కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తూ ఉన్నారు. అయితే ఆ సారి ఆయనకు టికెట్ దక్కడం అనుమానమే అంటున్నారు. ఆ క్రమంలో కొత్త అభ్యర్థి ఎంపిక కోసం పార్టీ కసరత్తు చేస్తోంది. ఇక ఆశావాహులు ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. విద్యాసంస్థలు యజమానులు కాంగ్రెస్ నుండి బరిలో నిలిచేందుకు పోటీ పడుతున్నారు. ఎమిగోస్ విద్యాసంస్థల అధినేత రమణా రెడ్డి, అల్ఫోస్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు.ఏమిగోస్ విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి గాంధీ భవన్లో ఇటీవల పిసిసి చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలను కలసి తన బయో డేటాను సమర్పించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మిగిలిన మంత్రులు, ఎమ్మెల్యే లు ఎంపీ లను కలసి మద్దతు కోరతానంటు న్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలా..? మద్దతు ఇవ్వాలా అనే దానిపై చర్చ నడుస్తుంది ఖమ్మం, వరంగల్, నల్గొండ టీచర్స్ నియోజక వర్గానికి ఎన్నిక జరగనుంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ గా అలుగుబెల్లి నర్సిరెడ్డి కొనసాగుతున్నారు. ఈ నియోజక వర్గం లో కమ్యూనిస్టుల అభ్యర్థిగా నర్సి రెడ్డి తిరిగి బరిలో ఉ ంటారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కామ్రెడ్లను కలుపుకుని పోయిన కాంగ్రెస్.. ఈ సారి అక్కడ వారికి మద్దతిస్తుందంటున్నారు.ఇక రెండో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం.. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల్లో విస్తరించి ఉంది. ప్రస్తుతం రఘోత్తమ్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ నియోజకవర్గానికి సంబంధించి పార్టీలో సీనియర్ నేతలు.. జిల్లా మంత్రుల అభిప్రాయాలు సేకరించాలని పీసీసీ ప్రెసిడెంట్ భావిస్తున్నారు. పార్టీలో ఉన్న ఉపాధ్యాయ సంఘం నేతల అభిప్రాయాలు సేకరించిన తర్వాత.. ఆ నియోజక వర్గం లో పార్టీ వ్యూహాన్ని ప్రకటించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం తొలి ప్రాధాన్యతగా మారింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఉద్యోగ నియామకాల మీదనే ఎక్కువ ఫోకస్ చేసింది కాబట్టి అక్కడ గెలిచి తీరతామన్న ధీమా పార్టీ పెద్దల్లో వ్యక్తమవుతుంది.

# హైదరాబాద్ లో తగ్గిన రియల్ జోష్...

హైదరాబాద్: గృహ విక్రయాలు 2024లో 5 లక్షల యూనిట్ల నుంచి 4.70 లక్షల యూనిట్లకు పడిపోయాయి. హైదరాబాద్‌లో అత్యధిక క్షీణత కనిపించింది. ఢిల్లీ-ఎన్సీఆర్, నవీ ముంబై నగరాల్లో మాత్రమే అమ్మకాలు పెరిగాయి.టాప్ 9 నగరాల్లో హౌసింగ్ సేల్స్ 9 శాతం క్షీణించి 4.7 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయి. అదే సమయంలో సార్వత్రిక ఎన్నికలు, రుతుపవనాల కారణంగా కార్యకలాపాలు రెండొంతులు తగ్గడంతో 2024లో కొత్త సరఫరా 15 శాతం క్షీణించి 4.11 లక్షల యూనిట్లకు పడిపోయిందని ఎన్‌ఎస్‌ఈ లిస్టెడ్ రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్ ఈక్విటీ నివేదిక తెలిపింది.

2023లో విక్రయించిన యూనిట్ల సంఖ్య 5.14 లక్షలు కాగా, 2023లో లాంచ్ చేసిన యూనిట్ల సంఖ్య 4.81 లక్షలుగా ఉంది. 2024 లో 9 నగరాలలో రెండు నగరాల్లో మాత్రమే గృహాల అమ్మకాలు పెరిగాయి. నవీ ముంబై అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. కాగా హైదరాబాద్ అత్యధిక క్షీణతను నమోదు చేసింది. 2024లో నవీ ముంబైలో గృహ విక్రయాలు 16 శాతం పెరిగి 33,870 యూనిట్లకు చేరుకున్నాయి. ఢిల్లీ-ఎన్సీఆర్‌లో గృహ విక్రయాలు 2024లో 5 శాతం పెరిగి 43,923 యూనిట్లకు చేరుకున్నాయి. బెంగళూరులో గృహ విక్రయాలు 9 శాతం క్షీణించి 60,506 యూనిట్లకు పరిమితమయ్యాయి. చెన్నైలో గృహ విక్రయాలు 11 శాతం క్షీణించి 19,212 యూనిట్లకు, హైదరాబాద్ లో 25 శాతం క్షీణించి 61,722 యూనిట్లకు పరిమితమయ్యాయి. ముంబైలో 6% తగ్గి 50,140 యూనిట్లకు, పూణేలో 13% తగ్గి 92,643 యూనిట్లకు, థానేలో 5% తగ్గి 90,288 యూనిట్లకు చేరుకున్నాయి. కోల్‌కతాలో గృహ అమ్మకాలు 2024 లో 1% తగ్గి 18,595 యూనిట్లకు చేరుకున్నాయి.

తొమ్మిది నగరాలకు గాను 4 నగరాల్లో కొత్త సరఫరా పెరిగింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్ అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. హైదరాబాద్ అత్యధిక క్షీణతను నమోదు చేసింది.2023 పీక్ ఇయర్ కావడంతో 2024లో హౌసింగ్ సప్లై, సేల్స్ తగ్గడానికి బేస్ ఎఫెక్ట్ కారణం. అయితే 2024 లో సరఫరా-డిమాండ్ నిష్పత్తి 2023లో మాదిరిగానే ఉంది. ఇది స్థిరాస్తి రంగం మౌలికాంశాలు బలంగా, ఆరోగ్యంగా ఉన్నాయని సూచిస్తుంది “ అని ప్రాప్ ఈక్విటీ సీఈవో, వ్యవస్థాపకుడు సమీర్ జసుజా అన్నారు.ఈ ఏడాది సరఫరా, అమ్మకాల పరంగా హైదరాబాద్ అత్యల్ప పనితీరు కనబరిచిందన్నారు. ఎన్సీఆర్‌లోని నగరాలు ఈ ఏడాదిలో కొత్త సరఫరా, అమ్మకాల్లో మంచి వృద్ధిని సాధించాయని తెలిపారు. బలహీనమైన డిమాండ్ డెవలపర్లను కొత్త ప్రాజెక్టులకు నెమ్మదిగా వెళ్లడానికి ప్రేరేపించి ఉండవచ్చనని తెలిపారు.ఢిల్లీ-ఎన్సీఆర్‌లో కొత్త సరఫరా 2024 లో 54% పెరిగి 45503 యూనిట్లకు, బెంగళూరులో సరఫరా 27% పెరిగి 72,111 యూనిట్లకు, చెన్నైలో 6% పెరిగి 20,522 యూనిట్లకు, ముంబై 4% పెరిగి 40,963 యూనిట్లకు చేరుకున్నాయి.హైదరాబాద్ (49%), కోల్‌కతా (28%), నవీ ముంబై (10%), పూణే (27%), థానే (25%) నగరాలలో కొత్త సరఫరా పడిపోయింది.

# సిరిసిల్ల నేతన్నలకు బంపర్ ఆఫర్

కరీంనగర్: వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సిరిసిల్ల నేతన్నకు రాష్ట్ర ప్రభుత్వం చేయుతనిచ్చింది. త్వరలో మహిళా గ్రూపులకు అందజేసే చీరల ఆర్డర్స్ సిరిసిల్ల నేతన్నకు సర్కార్ ఇచ్చింది. సాంచల చప్పుడుతో నేతన్నలు బిజీగా మారుతున్నారుసిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి నేతన్న బతుకు పై భరోసా కల్పించే చర్యలు ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫామ్ చీరల ఆర్డర్స్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందజేశారు.ఇందిరా క్రాంతి మహిళా శక్తి చీరల పథకంలో భాగంగా ఒకే రంగు చీరల ఆర్డర్స్ 4.24 కోట్ల మీటర్లు అందజేసింది. ఈ చీరలను ఈ ఏప్రిల్ 30 వ తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని టెస్కో జీఎం అశోక్ రావు తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీపడి స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారుప్రభుత్వ, ప్రైవేట్ ఆర్డర్స్ తయారు చేసేలా యంత్రాలు ఆధునీకరించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రూ. 500 కోట్ల బకాయిలు విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక, నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఇప్పటికే స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్ల ఆర్డర్స్ ఇచ్చామని వెల్లడించారుఆర్డర్స్ అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ సెక్రటరీకి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డర్స్ కాఫీ అందుకునే కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్, టెస్కో ఏడీ సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారుబతుకమ్మ చీరలు రద్దుతో నేత కార్మికులు ఆర్థిక ఇబ్బందుల పాలయ్యారు. నేసిన గుడ్డకు గిరాకీ లేక, చేతినిండా పని దొరక్క నేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏడాది కాలంలో 30 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. సంక్రాంతి కి రెండు నెలల ముందు తమిళనాడు ప్రభుత్వం పొంగల్ చీరల ఆర్డర్ తో నేత కార్మికులకు కాస్త ఊరట లభించింది. ప్రస్తుతం మహిళా గ్రూపులకు పంపిణీ చేసే చీరల ఆర్డర్ రావడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆర్డర్లు అన్ని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### పోచంపల్లి చీర.. రెండు డిజైన్లు

ప్రపంచవ్యాప్తంగా మగువలు మెచ్చే పట్టు చీరలకు ప్రసిద్ధి పోచంపల్లి. చేనేత కార్మికుల నైపుణ్యానికి ప్రతీక ఇక్కడి ఈ చీరలు. సృజనాత్మకత, నూతన డిజైన్లతో వస్త్రాల తయారీ ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపానికి నిదర్శనం. రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను నేసి తెలంగాణ చేనేత ఘనతను ఓ కళాకారుడు ఔరా అనిపించాడు.ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపాలు ఖండాంతర ఖ్యాతిని సాధించాయి. ఈ ప్రాంతంలోని నేతన్నలు ఎన్నో చేనేత పురస్కారాలను అందుకున్నారు. తాజాగా ఓ యువ చేనేత కళాకారుడు రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను సృష్టించాడు. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన సాయిని భరత్ అనే యువ చేనేత కళాకారుడు అద్భుత కళ రూపాలను రూపొందిస్తున్నాడు. ఎంటెక్ చేసిన సాయిని భరత్ కు చేనేత పై ఎంతో మక్కువ. అంది వస్తున్న టెక్నాలజీ సహాయంతో చేనేత రంగంలో అద్భుతాలు సృష్టించాలని ప్రయత్నించాడు. ఇందులో భాగంగానే కొన్నేళ్ల క్రితం భరత్ మొదటి సారిగా రెండు వేర్వేరు రంగులు, డిజైన్లు కలిగిన ఇక్కత్ దుపట్టాను మగ్గంపై తయారు చేశారు. ఎంతో కళాత్మకంగా దుపట్టాను రూపొందించి నందుకు గాను 2018లో కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అదే స్ఫూర్తితో ఇక్కత్ కీర్తిని ఖండాంతరం చేయాలని రెండున్నర ఏళ్లు కష్టపడి, ఎంతో సృజనాత్మకంగా ఆలోచించి ఒక చీరకు వేర్వేరు డిజైన్లు, రంగులు వచ్చేలా అభివృద్ధి చేశారు.అనంతరం టై అండ్ డై డిజైనింగ్, మగ్గంతో పాటు వీవింగ్‌లో సైతం ప్రత్యేకమైన పరిజ్ఞానాన్ని వినియోగించి 15 రోజులు మగ్గంపై నేసి రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, రంగులు కలిగిన ఉల్టా లేని పట్టు చీరను తయారు చేశారు. దీంతోపాటు కొత్త డిజైన్లతో 3 శాంపిల్ ఇక్కత్ పట్టుచీరలను రూపొందించారు. వీటికి పేటెంట్ కోసం భరత్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కత్‌లో సాధ్యం కాని ఓ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి.. పరిశ్రమకు కొత్త ఇమేజ్ తీసుకొస్తున్న భరత్ ప్రతిభను కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారులు, స్థానికులు ప్రశంసిస్తున్నారు. పట్టుచీరలే కాకుండా భవిష్యత్తులో ఫర్నిషింగ్ వస్త్రాలనూ రూపొందించనున్నట్లు భరత్ తెలిపారు.

# జీఆర్ఎఫ్ ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి

## - పెద్ద ధన్వాడలో రైతుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



జోగులాంబ గద్వాల: జీఆర్ఎఫ్ ఇథనాల్ ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలంటూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతులు గురువారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. వారికి వివిధ గ్రామాల ప్రజలు, రైతులు తరలివచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. జీఆర్ఎఫ్ ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాటంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. విషపూరితమైన జీఆర్ఎఫ్ ఇథనాల్ ఫ్యాక్టరీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతిచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు భూములను బలవంతంగా తీసుకోవడానికి ప్రభుత్వం రైతులను భయభ్రాంతుల గురిచేస్తూ.. అక్రమ కేసులు నమోదు చేస్తోందని చెప్పారు. ప్రజా ఉద్యమాలను అణచివేయాలని అధికారి యంత్రాంగం ద్వారా ఒత్తిడి చేస్తోందని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీల నిర్మాణానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ.. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులపై అక్రమ కేసులను నమోదు చేయడం దుర్మార్గమన్నారు. రైతులపై ప్రభుత్వం కక్షపూరితమైన విధానాలు అవలంబిస్తే జిల్లా వ్యాప్తంగా ప్రజా ఉద్యమం తీవ్రం చేస్తామని, సామాజిక, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం దుర్మార్గ విధానాలపై ప్రచారం చేస్తామని అన్నారు. ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలను కలుపుకుని పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషపూరితమైన కార్పొరేట్ కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం చేస్తున్న కుట్రలను వెంటనే విరమించుకుని, నడిగడ్డ రైతుల సాగు భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.

# రెవెన్యూ లో ఇంటి దొంగలు

మెదక్: సమాజానికి ఉపయోగపడే ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. కొంచెం అవకాశమున్నా అక్రమాలకు పాల్పడుతు న్నారు. దొరికనంతా దోచుకుంటున్నారు. పేద, ధనిక అని తేడా లేకుండా వసూళ్ల పర్వం పడుతున్నారు. యువతకు రోల్ మోడల్ గా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు డబ్బుల కోసం దిగజారి ప్రవర్తిస్తు న్నారు. తాజాగా ఎస్సారెస్పీ రెవిన్యూ అధికారులు టేకు దొంగలుగా మారారు. ఎలాంటి అనుమతి లేకుండా టేకు చెట్లను నరికివేస్తున్నారు. ఎస్సారెస్పీ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో ఎలాంటి గుట్టు చప్పుడు లేకుండా టేకు చెట్లను నరికి దొంగలిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. రక్షించాల్సిన అధికారులు భక్షించడమేంటని పలువురు నిలదీస్తున్నారు. కార్యాలయం లోపల టేకు చెట్లను నరికి దొంగలించి గదిలో భద్రపరిచారు. అంతేగాకుండా మొదలు భాగం కనబడకుండా మోరం కప్పే ప్రయత్న చేస్తున్నారు.అయితే.. మీడియా ప్రతినిధులను చూడగానే స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ అయిన అజయ్ కుమార్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. తనకు ఈ టేకు చెట్ల దొంగతనానికి ఎలాంటి సంబంధం లేదని బుకాయింపు చర్యలకు పాల్పడ్డాడు. ఫారెస్ట్ అధికారులు కార్యాలయానికి చేరుకుని.. కార్యాలయం తలుపులు బద్దలు గొట్టి టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 15 టేకు దుంగలను గుర్తించి నెంబరింగ్ వేసి పంచనామా చేశారు. అక్రమాలకు పాల్పడిన ఈ రెవిన్యూ అధికారులపై ఫారెస్ట్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.నిజాయితీ ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు ఇలా అవినీతికి పాల్పడడం పట్ల సోషల్ మీడియాలో నెటిజన్లు నిలదీస్తున్నారు. ఇలాంటి అవినీతి పనులకు పాల్పడే అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.

# షమీని ఆడించకపోతే ఆ వార్తలే

## నిజమనుకొనే ప్రమాదం: చోప్రా



ఇంగ్లండ్‌తో భారత్ టీ20 సిరీస్ ఆడుతోంది. దాదాపు 14 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టేందుకు సిద్ధమైన సీనియర్ పేసర్ మహ్మద్ షమీ (%వాష్టుఎఱ%)ని మేనేజ్‌మెంట్ ఎంపిక చేసింది. కానీ, ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో అతడు బరిలోకి దిగలేదు. దీనికి కారణం ఏంటనేది కెప్టెన్ సూర్యకుమార్‌తోపాటు ఓపెనింగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఇప్పటికే వెల్లడించారు. పిచ్ పరిస్థితుల ఆధారంగా ముగ్గురు స్పిన్నర్లను తీసుకోవాల్సి వచ్చిందని.. ఒకే ఒక్క ప్రధాన పేసర్‌తో ఆడినట్లు తెలిపారు. అయితే, మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో షమీ మోకాలికి బ్యాడ్ వేసుకొని బౌలింగ్ సాధన చేసిన వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అతడి మోకాలిలో మళ్లీ స్వల్ప వాపు వచ్చిందనే వార్తలు చక్కర్లు కొట్టాయి. దీంతో ఇలాంటి వాటికి ముగింపు పలకాలంటే షమీని ఆడించాలని భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా సూచించాడు. మేనేజ్‌మెంట్ చెబుతోన్న కారణాలు సరిగ్గా లేవనిపిస్తోందని వ్యాఖ్యానించాడు.

“ఐదు టీ20ల సిరీస్‌లో ఒక మ్యాచ్ ముగిసింది. ఇంకా నాలుగు మిగిలి ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో షమీని ఆడించలేదు. అతడికి తుది జట్టులో అవకాశం కల్పించలేదంటే వందశాతం ఫిట్‌గా లేడని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ‘పిచ్ బాగోలేదు.. అందుకే అదనంగా స్పిన్నర్‌ను తీసుకున్నాం. రవి బిష్ణోయ్‌తో కలిపి ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాము’ అని చెబుతున్నారు. కానీ, నాకు ఆ సమాధానం సరిగ్గా లేదనిపిస్తోంది. ఇలాంటి వాటిని పక్కన పెట్టేసి.. షమీని ఆడించాలి. ఇంకా నాలుగు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. తరచూ వేదికలు మారుతూ ఉండాలి. అయినా అతడిని ఆడించలేదంటే ఇంకా పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదనే భావించాలి. ఈ విషయంలో ఫ్యాన్స్ తీవ్ర ఆందోళనతో ఉన్నారు. కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీ ముందుంది. ఈ క్రమంలో షమీకి మరిన్ని అవకాశాలు ఇవ్వాలి. లేకపోతే అంతర్జాతీయ మ్యాచులకు తగ్గట్టు సిద్ధంకావడం ఇబ్బందిగా మారే ప్రమాదం ఉంది” అని చోప్రా వెల్లడించాడు. రెండో టీ20 మ్యాచ్ శనివారం చెన్నై వేదికగా జరగనుంది.

ఇంగ్లండ్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మను మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ అభినందించాడు. “నూతన భారత జట్టు నిర్భయంగా ఆడుతోంది. ఇలా చూడటం చాలా ఆనందంగా ఉంది. ఎవరూ కూడా వ్యక్తిగత మైలురాళ్ల కోసం చూడటం లేదు. నిస్వార్థ క్రికెటర్ ఎప్పుడైనా సరే టీ20ల్లో అత్యంత డేంజరస్ బ్యాటర్” అని వ్యాఖ్యానించాడు. అభిషేక్ కేవలం 34 బంతుల్లోనే 79 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

# శార్దూల్ ఠాకూర్ సెంచరీ!



ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024-25లో టీమిండియా పేస్ ఆల్‌రౌండర్, ముంబై క్రికెటర్ శార్దూల్ ఠాకూర్ జోరు కొనసాగుతోంది. జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్ శతకంతో చెలరేగాడు.

రెండో ఇన్నింగ్స్‌లో 101 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును శార్దూల్ ఠాకూర్ మరోసారి ఆదుకున్నాడు. 105 బంతుల్లో 15 ఫోర్లతో సెంచరీ నమోదు చేశాడు.

తొలి ఇన్నింగ్స్‌లోనూ శార్దూల్ ఠాకూర్ 51 పరుగులు చేసిన విషయం తెలిసిందే. శార్దూల్ సెంచరీతో ముంబై భారీ స్కోర్ దిశగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 67 ఓవర్లలో 7 వికెట్లకు 274 పరుగులు చేసింది. శార్దూల్ ఠాకూర్(119 బంతుల్లో 17 ఫోర్లతో 113) సెంచరీతో రాణించగా.. తనూష్ కోటియన్(119 బంతుల్లో 6 ఫోర్లతో 58 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

ఈ ఇద్దరూ ఇప్పటికే 8వ వికెట్‌కు 173 పరుగులు అజేయంగా జోడించారు. యశస్వి జైస్వాల్(26), రోహిత్ శర్మ(28) రాణించారు. జమ్మూ కశ్మీర్ బౌలర్లలో ఆకిబ్ నబీ(3/69) మూడు వికెట్లు తీయగా.. ఉమన్ నజీర్ మిర్(2/76), యుధ్‌వీర్ సింగ్(2/63) రెండేసి వికెట్లు తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 120 పరుగులకే ఆలౌటైంది. శార్దూల్ ఠాకూర్(57 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51), తనూష్ కోటియన్(36 బంతుల్లో 5 ఫోర్లతో 26) మినహా అంతా విఫలమయ్యారు. రోహిత్ శర్మ(3), యశస్వి జైస్వాల్(4), అజింక్యా రహానే(12), శ్రేయస్ అయ్యర్(11), శివమ్ దూబే(0) దారుణంగా విఫలమైన వికెట్‌పై 8వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శార్దూల్ ఠాకూర్.. తనూష్ కోటియన్‌తో కలిసి 8వ వికెట్‌కు 63 పరుగులు జోడించాడు.

జమ్మూ కశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 41.3 ఓవర్లలో 206 పరుగులకు ఆలౌటైంది. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్థి(5/52) ఐదు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్(2/39), శామ్స్ ములానీ(2/61) రెండేసి వికెట్లు పడగొట్టారు. శివమ్ దూబేకి ఓ వికెట్ దక్కింది. 86 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై..శార్దూల్ ఠాకూర్‌తో రెండో ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే ముంబై ఆధిక్యం 188 పరుగులకు చేరింది.

# పాపం జకోవిచ్.. వెంటాడిన దురదృష్టం!



25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంగా ఆస్ట్రేలియా ఓపెన్ 2025 బరిలోకి దిగిన సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్‌ను దురదృష్టం వెంటాడింది. అసాధారణ ప్రదర్శనతో సెమీఫైనల్ చేరిన ఈ సెర్బియా స్టార్..

అనూహ్య రీతిలో టోర్నీ నుంచి తప్పుకున్నాడు.

జర్మనీ స్టార్ అలెగ్జాండ్ జ్వెరెవ్‌తో గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో దురదృష్టవశాత్తు జకోవిచ్ గాయపడ్డాడు. దాంతో ఆట మధ్యలోనే వైదొలగడంతో జ్వెరెవ్ విజేతగా నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. తనకు అలవాటైన రీతిలోనే జకోవిచ్ 6-7(5/7)తో తొలి సెట్‌ను కోల్పోయాడు. గాయం కారణంగా ఆట మధ్యలోనే వైదొలిగాడు. తొలి సెట్ కోల్పోయిన జకోవిచ్‌ను ప్రేక్షకులు ఎగతాళి చేశారు. హోరాహోరీగా సాగిన తొలి సెట్ టై బ్రేక్‌కు దారి తీయగా.. అలెగ్జాండర్ జ్వెరెవ్ పైచేయి సాధించాడు. కార్లోస్ అల్కరాజ్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లోనే జకోవిచ్ గాయపడ్డాడు. అయినా సెమీఫైనల్లో బరిలోకి దిగి పోరాడాడు. కానీ గాయం తీవ్రత ఎక్కువ కావడంతో ఆట మధ్యలోనే తప్పుకున్నాడు.

సెకండ్ సెట్ ఆరంభంలో బంతిని నెట్స్‌లోకి కొట్టిన జకోవిచ్.. వెంటనే మ్యాచ్ నుంచి తప్పుకుంటున్నట్లు చైర్ అంపైర్‌కు తెలియజేశాడు.దాంతో అంపైర్ జ్వెరెవ్‌ను విజేతగా ప్రకటించాడు.

ఈ విజయానంతరం జ్వెరెవ్ మాట్లాడుతూ.. గాయంతో తప్పుకున్న జకోవిచ్‌ను ఎగతాళి చేయడం సరికాదన్నాడు. ‘ప్రతీ ఒక్కరు టికెట్లు కొని మ్యాచ్ చూసేందుకు వచ్చారని నాకు తెలుసు. ఐదు సెట్ల మ్యాచ్ చూడాలని ఆశపడ్డారు. జకోవిచ్ పొత్తి కడుపు, తొడ కండరాల గాయంతో బాధపడుతూ ఈ టోర్నీలో విజయాలు సాధించాడు. కాబట్టి అతనికి కనీస గౌరవం ఇవ్వండి.’అని జ్వెరేవ్ కోరాడు.

ఆస్ట్రేలియా ఓపెన్‌లో జ్వెరెవ్ ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. సినర్, షెల్టన్ మధ్య జరిగే రెండో సెమీఫైనల్ విజేతతో జ్వెరేవ్ ఫైనల్ మ్యాచ్ ఆడనున్నాడు. ఈ మ్యాచ్ ఆదివారం జరగనుంది.

మహిళల సింగిల్స్ ఫైనల్లో సబలెంక(బెలారస్), మాడిసన్ కీస్(అమెరికా) ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ శనివారం జరగనుంది.

# 12 వికెట్లతో రవీంద్ర జడేజా విజృంభణ...

## పంత్ జట్టు ఘోర పరాజయం

**సౌరాష్ట్ర, ఢిల్లీ మధ్య రంజీ మ్యాచ్**

**ఢిల్లీని 10 వికెట్ల తేడాతో ఓడించిన సౌరాష్ట్ర**

**సౌరాష్ట్ర తరఫున బరిలోకి జడేజా.. ఢిల్లీకి పంత్ ప్రాతినిధ్యం**

**బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమైన రిషభ్ పంత్**

**బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శనతో సౌరాష్ట్రకు విజయాన్ని అందించిన జడ్డూ**




రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, శ్రేయస్ అయ్యర్ వంటి టీమిండియా స్టార్ ప్లేయర్లు ప్రస్తుతం జరుగుతున్న రంజీ సీజన్‌లో ఆడుతున్న విషయం తెలిసిందే. అయితే, వీరందరూ బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయ్యారు. కానీ, రవీంద్ర జడేజా మాత్రం బౌలింగ్‌లో సత్తాచాటాడు.

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సౌరాష్ట్ర జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. పంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఢిల్లీ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో జడ్డూ మొత్తం 12 వికెట్లు పడగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్ లో 5 వికెట్లు తీసిన అతడు... రెండో ఇన్నింగ్స్ లో ఏకంగా 7 వికెట్లు సాధించాడు. దీంతో ఢిల్లీపై సౌరాష్ట్ర 10 వికెట్ల తేడాతో సునాయాసంగా గెలిచింది.

ఇక ఢిల్లీ జట్టులో ఉన్న పంత్‌పై అందరి కళ్లు ఉండగా... అతడు మాత్రం మరోసారి ఫెయిల్ అయ్యాడు. మొదటి ఇన్నింగ్స్ లో 1 పరుగుకే పెవిలియన్ చేరిన అతడు.. రెండో ఇన్నింగ్స్ లో 17 రన్స్ మాత్రమే చేశాడు. ఇక తొలి ఇన్నింగ్స్ లో జడ్డూ (5 వికెట్లు) దెబ్బకు ఢిల్లీ 188 రన్స్‌కే పరిమితమైంది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన సౌరాష్ట్ర 271 పరుగులు చేసింది. దీంతో ఆ జట్టుకు 83 పరుగుల ఆధిక్యం దక్కింది.

అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఢిల్లీని మరోసారి జడేజా ఘోరంగా దెబ్బ తీశాడు. 38 పరుగులు ఇచ్చి 7 వికెట్లు పడగొట్టాడు. దాంతో ఢిల్లీ జట్టు కేవలం 94 పరుగులకే కుప్పకూలింది. సౌరాష్ట్ర ముందు 12 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆ టార్గెట్‌ను సౌరాష్ట్ర వికెట్ నష్టపోకుండా ఛేదించింది.

రెండు ఇన్నింగ్స్ లలో కలిపి 12 వికెట్లు తీసిన జడ్డూకు ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ అవార్డు దక్కింది. కాగా, జడేజాకు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 5 వికెట్ల ప్రదర్శన చేయడం ఇది 36వ సారి.

అటు, జమ్మూకశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్, యశస్వి జైస్వాల్ ఘోరంగా విఫలమయ్యారు. రోహిత్ తొలి ఇన్నింగ్స్ లో 3 పరుగులే చేసినా... రెండో ఇన్నింగ్స్ లో మాత్రం 28 రన్స్ తో పర్వాలేదనిపించాడు.

# తండ్రి ఆండ్రూ ఫ్లింటాఫ్ రికార్డును

# బద్దలుకొట్టిన కొడుకు రాకీ ఫ్లింటాఫ్

**అతిపిన్న వయసు (16 ఏళ్ల 291 రోజులు)లో శతకం బాదిన రాకీ**

**గతంలో అతని తండ్రి ఆండ్రూ ఫ్లింటాఫ్ (20 ఏళ్ల 18 రోజులు) పేరిట ఈ రికార్డు**

**ప్రస్తుతం ఇంగ్లండ్ లయన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాకీ ఫ్లింటాఫ్**




ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్ కుమారుడు రాకీ ఫ్లింటాఫ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు. ఇంగ్లండ్ లయన్స్ జట్టు తరఫున అతిపిన్న వయసు (16 ఏళ్ల 291 రోజులు)లో శతకం బాదిన ఆటగాడిగా నిలిచాడు.

తద్వారా, గతంలో తన తండ్రి ఆండ్రూ ఫ్లింటాఫ్ (20 ఏళ్ల 18 రోజులు) పేరిట ఉన్న రికార్డును రాకీ బద్దలుకొట్టాడు. ఆండ్రూ 1998లో కెన్యాపై సెంచరీ చేయగా... 26 ఏళ్ల తర్వాత రాకీ క్రికెట్ ఆస్ట్రేలియా ఎలెవెన్‌పై ఈ రికార్డు సాధించాడు.

161 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి జట్టు పీకలోతు కష్టాల్లో ఉన్నప్పుడు తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రాకీ ఫ్లింటాఫ్ అద్భుతమైన సెంచరీ (124 బంతుల్లో 108 రన్స్)తో ఆదుకున్నాడు. దాంతో ఇంగ్లండ్ లయన్స్ జట్టు 316 పరుగులు చేసింది. అంతకుముందు ఆస్ట్రేలియా ఎలెవెన్ టీమ్ తన తొలి ఇన్నింగ్స్ లో 214 రన్స్‌కే ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లండ్ లయన్స్ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 102 పరుగులు లీడ్‌ను సాధించింది.

# వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్ ప్రకటించిన

## ఐసీసీ... ప్రతిదీ ఆశ్చర్యమే!

11 మందితో వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్-2024 ప్రకటించిన ఐసీసీ

ఒక్క భారత ఆటగాడికీ దక్కని స్థానం

కెప్టెన్ గా శ్రీలంక క్రికెటర్ చరిత్ అసలంక

11 మంది జట్టులో 10 మంది ఆసియా జట్ల ఆటగాళ్లే

విండీస్ ప్లేయర్ షెర్ఫానే రూథర్ ఫర్డ్ ఒక్కడే ఆసియా వెలుపలి ఆటగాడు టీమిండియాలో హార్డ్ హిట్టర్లకు, డైనమిక్ అండ్ డాషింగ్ బ్యాట్స్ మన్లకు ఎప్పుడూ కొదవలేదు. కానీ ఆశ్చర్యకర రీతిలో, ఐసీసీ ప్రకటించిన వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్-2024లో ఒక్క భారత క్రికెటర్ కు కూడా స్థానం లభించలేదు.

గత వన్డే వరల్డ్ కప్ లో రన్నరప్ గా నిలిచిన టీమిండియా నుంచి కనీసం ఒక్కరు కూడా ఐసీసీ టీమ్ లో ప్రాతినిధ్యం దక్కించుకోలేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం.

ఐసీసీ ప్రకటించిన వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్ కు కెప్టెన్ గా శ్రీలంక క్రికెటర్ చరిత్ అసలంకను ఎంపిక చేయడం మరో ఆశ్చర్యకర అంశం. వీటన్నింటినీ మించిన షాకింగ్ అంశం ఏమిటంటే...

ఈ 11 మంది టీమ్ లో 10 మంది ఆసియా జట్లకు చెందిన ఆటగాళ్లే. షెర్ఫానే రూథర్ ఫర్డ్ (వెస్టిండీస్) ఒక్కడే ఆసియా వెలుపలి ఆటగాడు. టీమిండియాతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి అగ్రశ్రేణి జట్ల ఆటగాళ్లకు ఈ టీమ్ లో ప్లేస్ దక్కలేదు.

ఐసీసీ వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్-2024...

చరిత్ అసలంక (కెప్టెన్)- శ్రీలంక




సయామ్ అయూబ్- పాకిస్థాన్

రహ్మానుల్లా గుర్బాజ్- ఆఫ్ఘనిస్థాన్

పత్తుమ్ నిస్సాంక- శ్రీలంక

కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్)- శ్రీలంక

షెర్ఫానే రూథర్ ఫర్డ్- వెస్టిండీస్

అజ్మతుల్లా ఒమర్జాయ్- ఆఫ్ఘనిస్థాన్

వనిందు హసరంగ- శ్రీలంక

షహీన్ షా అఫ్రిది- పాకిస్థాన్

హరీస్ రవూఫ్- పాకిస్థాన్

అల్లా మహ్మద్ ఘజన్ ఫర్- ఆఫ్ఘనిస్థాన్

ఇక మహిళల ఐసీసీ వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్-2024లో మాత్రం భారత్ నుంచి స్మృతి మంధన, దీప్తి శర్మ స్థానం సంపాదించారు.

# ICC టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్ ..

గత సంవత్సర కాలంగా క్రికెట్ లో అసాధారణ ప్రతిభ కనబర్చిన 11 మంది ఆటగాళ్ల లిస్టును ఐసీసీ ప్రకటించింది. టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్ అనే పేరుతో జాబితాను విడుదల చేసింది ఐసీసీ.

అయితే ఆ లిస్టులో టీమిండియా నుంచి ముగ్గురు ప్లేయర్స్ కు చోటు దక్కింది. టీమ్ ఇండియా స్టార్ పేసర్, వరల్డ్ నెం.1 టెస్టు బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, యంగ్ బ్యాట్స్ మెన్ యశస్వీ జైశ్వాల్, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా స్క్వాడ్ లో ఉన్నారు. ఇక ఈ జట్టుకు ఆస్ట్రేలియా సారథి పాట్ కమిన్స్? కెప్టెన్?గా ఎంపికయ్యాడు.

చరిత్ర సృష్టించిన బుమ్రా..

గతేడాది జరిగిన మొత్తం 13 టెస్టుల్లో బుమ్రా ఏకంగా 71 వికెట్లు సాధించాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్ లోనూ 9 ఇన్నింగ్స్ ఆడిన బుమ్రా 32సార్లు బ్యాట్స్ మెన్ ను ఔట్ చేశాడు. ఈ టెస్టు సిరీస్ లో అతని సగటు 13.06గా ఉంది. బౌలింగ్ తోపాటు కెప్టెన్సీలోనూ బుమ్రా సత్తా చాటాడు. దీంతో ఆసీస్ తో జరిగిన మొదటి టెస్టులో టీమిండియా 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. పరుగుల పరంగా ఇది భారత్ కు అతిపెద్ద విజయం.

యంగ్ బ్లాస్టర్ జైశ్వాల్..

టీమిండియా యంగ్ బ్యాట్స్ మెన్ యశస్వీ జైశ్వాల్ గతేడాది మొత్తం 15 మ్యాచ్ లు ఆడి 1478 పరుగులు రాబట్టాడు. గతేడాది ఇంగ్లాండ్ తో జరిగిన టెస్ట్ సిరీస్ లో జైశ్వాల్ మొత్తం 712 పరుగులు చేశాడు. పెర్త్ లో జరిగిన మ్యాచ్ లో 161 పరుగులు చేయడం ఎప్పటికీ మరచిపోలేని ఇన్నింగ్స్. బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలోనూ జైశ్వాల్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ మాత్రమే జైశ్వాల్ కంటే ముందు వరుసలో ఉన్నాడు. రూట్ 17 మ్యాచ్ లు ఆడి 1556 పరుగులు చేశాడు. రూట్ తో పాటు మరో ఇంగ్లాండ్ ఆటగాడు హారీ బ్రూక్(1100) కూడా ఐసీసీ టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్ లిస్ట్ లో చోటు దక్కింది.

జడ్డూ.. మరోసారి ..

టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా మరోసారి ఐసీసీ టెస్టు టీమ్ ఆఫ్ ది ఇయర్ లిస్ట్ లో నిలిచాడు. 2024లో 527 పరుగులు చేసిన జడేజా.. 48 వికెట్లు సాధించాడు. బ్యాటింగ్ లో అతని సగటు 29.27 ఉండగా.. బౌలింగ్ లో మాత్రం 24.29 గా ఉంది.

ఇక ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఈ జట్టుకు సారథిగా ఎంపికయ్యాడు.

ఐసీసీ టెస్ట్ టీమ్ ఇదే

యశస్వీ జైశ్వాల్(భారత్), బెన్ డకెట్(ఇంగ్లాండ్), కేన్ విలియమ్సన్(న్యూజిలాండ్), జో రూట్(ఇంగ్లాండ్), హారీ బ్రూక్(ఇంగ్లాండ్)

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**